తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

7 ఏప్రిల్ 2025

సంపుటి : 282

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## కమనీయం.. రమణీయం

- సతీ సమేతంగా భద్రాదికి తరలివచ్చిన సీఎం రేవంత్
- తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలి వచ్చిన భక్తులు
- భక్తులతో కిక్కిరిసిన మిథిలా స్టేడియం
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి , మంత్రులు కొండ సురేఖ ,తుమ్మల ,పొంగులేటి
- నేడు పట్టాభిషేక మహోత్సవం
- చీఫ్ గెస్ట్ గా విచ్చేయనున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

హైదరాబాద్, ఏప్రిల్ 06 తరంగాలు

భద్రాద్రి రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. రామ నామ జపంతో భక్తులు పరవశించిపోతుండగా.. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున 2 గంటలకే స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళాశాసనం, అభిషేకం చేశారు. తదుపరి

-మిగతా 2 లో





## త్వరలో 'ఒకే రాష్ట్రం-ఒకే ఆర్ఆర్‌బీ'

- వెల్లడించిన కేంద్ర ఆర్థిక శాఖ

న్యూఢిల్లీ ఏప్రిల్ 06 తరంగాలు

త్వరలోనే 'ఒకే రాష్ట్రం-ఒకే ఆర్ఆర్‌బీ' విధానాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అమలు చేయనుంది. సమర్థ నిర్వహణ, ఖర్చుల హేతుబద్ధీకరణ, 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు (ఆర్ఆర్‌బీ)ల ఏకీకరణ కోసం ఈ ప్రణాళిక అమలు చేయనున్నట్టు తెలిపింది. ఏకీకరణకు సంబంధించి చాలావరకు పని పూర్తయ్యిందని, దీనికి సంబంధించి నాలుగో విడత

-మిగతా 2 లో



## అమెరికాలో నిరసన జ్వాలలు

- ట్రంప్, ఎలన్ మస్క్ తీరుకు వ్యతిరేకంగా భారీ ఆందోళనలు
- టారిఫోన్మాదం, ఉద్యోగాల కుదింపుపై దేశమంతటా ర్యాలీలు
- 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో నిర్వహణ

వాషింగ్టన్ ఏప్రిల్ 06 తరంగాలు

అమెరికాలో ఆ దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్‌నకు అక్కడి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదరవుతున్నది. ట్రంప్, ఆయన యంత్రాంగంలో భాగమైన ప్రపంచ సంపన్నుడు, వివాదాస్పద డోజ్‌కు నేతృత్వం వహిస్తున్న టెస్లా అధినేత ఎలన్ మస్క్ విధానాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో ఆందోళనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తాజాగా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిరసనకారులు

-మిగతా 2 లో



## దమ్ముంటే బీసీ బిల్లుపై మోడీని ఒప్పించాలి

- బండిసంజయ్‌కు మహేశ్‌కుమార్ గౌడ్ సవాల్

హైదరాబాద్, ఏప్రిల్ 06 తరంగాలు

దమ్ముంటే బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీని ఒప్పించాలని కేంద్రమంత్రి బండి సంజయ్‌కు పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సవాల్ విసిరారు. బండిసంజయ్ దిగజారి వ్యాఖ్యలు చేయడం మంచిపద్ధతి కాదని మండిపడ్డారు. ఆదివారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..

-మిగతా 2 లో

## పంబన్ వంతెన జాతికి అంకితం

- ప్రారంభోత్సవ సభలో డిఎంకెపై ప్రధాని మోడీ విసుర్లు
- డిలిమిటేషన్‌పై ప్రజల భయాలను తొలగించండి : స్టాలిన్

రామేశ్వరం ఏప్రిల్ 06 తరంగాలు

: తమిళనాడులో ప్రధాన భూభాగాన్ని రామేశ్వరం ద్వీపంతో కలుపుతూ నిర్మించిన పంబన్ వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో మోడీ మాట్లాడుతూ తమిళనాడు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసిందంటూ చెప్పుకొచ్చారు. పనిలో పనిగా రాష్ట్ర ప్రభుత్వంపైనా, అధికార

-మిగతా 2 లో





## నేడు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

- ఖాళీ అయిన 8మంది ఎమ్మెల్సీ స్థానాల్లో కొత్త సభ్యులు

హైదరాబాద్, ఏప్రిల్ 06 తరంగాలు

రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్రం లో ఇటీవల శాసనమండలిలో ఖాళీ అయిన 8మంది ఎమ్మెల్సీ స్థానాల్లో కొత్త సభ్యులు ఎన్నికయ్యారు. వీరి లో ఎమ్మెల్యే కోటాలో ఐదుగురు, ఉపాధ్యాయ కోటాలో ఇద్దరు, గ్రాడ్యుయేట్ కోటాలో ఒకరు ఎమ్మెల్సీలుగా

-మిగతా 2 లో

## బాల రాముడి నుదుటిపై సూర్య తిలకం

అయోధ్య ఏప్రిల్ 06 తరంగాలు



శ్రీరామ జన్మభూమి అయోధ్యలోని బాల రాముడి నుదుటిపై సూర్య తిలకం శోభాయమానంగా ప్రకాశించింది. శ్రీరాముడు జన్మించిన పర్వదినం శ్రీరామ నవమి సందర్భంగా సూర్య కిరణాలు నేరుగా ఆయన నుదుటిని తాకాయి. ఆదివారం మధ్యాహ్నం కచ్చితంగా 12 గంటలకు ఈ దృశ్యం భక్తులకు కనువిందు చేసింది. దీంతో భక్తులంతా భక్తిపారవశ్యంలో ఓలలాడారు. దివ్యానుభూతికి లోనయ్యారు.శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా భక్తులు భజనలు, రామ నామ జపాలు, రామాయణ పారాయణలు చేశారు.

## భారత్ సహా 14 దేశాల వీసాలు రద్దు..

- సౌదీ అరేబియా నిర్ణయం

న్యూఢిల్లీ:ఏప్రిల్ 06 తరంగాలు




ఉమ్రా, బిజినెస్, ఫ్యామిలీ విజిట్ వీసాల జారీపై సౌదీ అరేబియా తాత్కాలిక నిషేధం విధించింది. సరైన రిజిస్ట్రేషన్ లేకుండా హజ్ యాత్ర చేయడానికి జరిగే ప్రయత్నాలను నిరోధించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. చాలా దేశాల నుంచి ఇటువంటి వీసాలపై వచ్చి, గడువు ముగిసినప్పటికీ సౌదీ అరేబియాలోనే ఉంటూ, అధికారిక ధ్రువీకరణ లేకుండా హజ్‌లో పాల్గొంటున్నారని అధికారులు తెలిపారు.ఈ తాత్కాలిక నిషేధం భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ సహా 14 దేశాల నుంచి వచ్చేవారికి వర్తిస్తుందని చెప్పారు. హజ్ యాత్ర సజావుగా, సురక్షితంగా నిర్వహించేందుకు వీసాల జారీపై కఠిన నిబంధనలను అమలు చేస్తున్నట్టు తెలిపింది.

## వృద్ధి రేటులో 2వ స్థానంపై సిఎం హర్షం

అమరావతి ఏప్రిల్ 06 తరంగాలు



దేశంలో అధిక వృద్ధి రేటు సాధించిన రాష్ట్రాల్లో ఎపి రెండో స్థానంలో నిలవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం 8.21 శాతం వృద్ధితో రెండో స్థానంలో నిలిచిందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆదివారం వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ గణాంక, పథకాల అమలు మంత్రిత్వశాఖ 2024-25 ఆర్థిక సంవత్సరానికి

-మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# కృష్ణా ట్రైబ్యునల్ విచారణకు నేనొస్తా



హైదరాబాద్, ఏప్రిల్ 06 తరంగాలు

కృష్ణా జలాల్లో ఏపీ-తెలంగాణ వాటాల పంపిణీకి జస్టిస్ బ్రిజేశ్‌కుమార్ నేతృత్వంలోని ట్రైబ్యునల్-2 విచారణలకు తానూ స్వయంగా హాజరవుతానని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన జలసౌధలో సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ నేతృత్వంలో కృష్ణా ట్రైబ్యునల్-2 ఎదుట రాష్ట్రం తరఫున వాదనలను వినిపిస్తున్న న్యాయ బృందంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. న్యాయ బృందానికి సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. డాటా సేకరణ, క్షేత్రస్థాయి సమాచారం, పిటిషన్లను రూపొందించే విషయంలో న్యాయబృందానికి పూర్తి సహకారం అందించాలని, వారికి అవసరమైన రవాణా, బస సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ట్రైబ్యునల్ విచారణల సందర్భంగా న్యాయ బృందానికి మంత్రి పలు సూచనలు చేశారు. “తెలంగాణ వాదనలు కేవలం గణాంకాల కోసం కాదు. న్యాయం కోసం జరిపే పోరాటం. రాష్ట్ర హక్కులను కాపాడుకునే తాపత్రయం” అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధంగా.. సాంకేతికపరంగా రాష్ట్రానికి న్యాయమైన వాటాలను దక్కించుకునేలా ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలను వినిపించాలని న్యాయబృందాన్ని కోరారు. దశాబ్దాలుగా తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిచేసేందుకు కాంగ్రెస్ సర్కారు కృతనిశ్చయంతో ఉందన్నారు. సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ ఇటీవల జరిగిన విచారణ వివరాలను మంత్రికి వివరించారు. ఈనెల 15 నుంచి 17 తేదీల్లో జరిగే విచారణకు సర్వసన్నద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఇప్పటి వరకు జరిగిన విచారణల్లో తాము చేసిన వాదనలను, తాజా స్థితిగతులను వెల్లడించారు. తెలంగాణలో కృష్ణానది పరీవాహక విస్తీర్ణం, జనాభా, సాగునీటి సరఫరా సామర్థ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, సమ కేటాయింపుల కోసం ట్రైబ్యునల్ ఎదుట వాదనలను వినిపిస్తున్నట్లు చెప్పారు. సమీక్షలో నీటిపారుదల శాఖ సలహాదారులు ఆదిత్యనాథ్‌దాస్, ఈఎన్‌సీ(జనరల్) జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం... రమణీయం

(మొదటి తరువాయి)



ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, కమిషనర్ శ్రీధర్ పాల్గొన్నారు. ఉదయం 9.45 గంటలకు వేద పండితుల మంత్రోచ్చరణ నడుమ ఊరేగింపుగా మిథిలా స్టేడియంలోని కల్యాణ మండపానికి స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తీసుకొచ్చారు. స్వర్ణ సింహాసనంపై స్వామివారిని, అమ్మవారిని ఆసీనులను చేశారు. కళ్యాణం సందర్భంగా భక్తరామదాసు చేయించిన నగలను వధూవరులకు ధరింపజేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్‌రెడ్డి తొలిసారి సతీసమేతంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. రేవంత్‌రెడ్డి, ఆయన సతీమణి గీత ఉదయం 11.33 గంటలకు రామాలయానికి చేరుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. పూజల తర్వాత సీఎం దంపతులు 11.45 గంటలకు మిథిలా స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ జీలకర్రబెల్లం సమయంలో పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రామయ్యకు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నం సమీపించగానే వేద పండితులు ఉత్సవమూర్తుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. అనంతరం మూడు సూత్రాలతో కన్నుల పండువగా మాంగళ్య ధారణ నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి తిలకించారు. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. టీటీడీ తరఫున చైర్మన్ బీఆర్ నాయుడు శ్రీసీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు.

### భారీగా తరలివచ్చిన భక్తజనం

సీతారాముల కల్యాణాన్ని తిలకించడానికి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. వసతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎండ తీవ్రతను తాళలేక అవస్థలు పడ్డారు. కల్యాణ మండపానికి చేరుకునే మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేయడంతో భక్తులు ఇక్కట్ల పాలయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే సమయంలో గంటపాటు సామాన్య భక్తులకు స్వామి వారి దర్శనాన్ని నిలిపివేశారు. ఒక మహిళా ఎస్సై అత్యుత్సాహం ప్రదర్శించారు. నిఘా వర్గాల సిబ్బందిని సైతం వెళ్లిపోవాలని హుకుం జారీ చేయడం గమనార్హం. ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సీఎం రాకను చిత్రీకరించేందుకు ప్రయత్నించగా వారినీ ఆ ఎస్సై వెళ్లిపోవాలని హెచ్చరించారు. తమకు పాస్‌లు ఉన్నాయని చెప్పినా వినిపించుకోలేదు. చివరిలో కల్యాణ తలంబ్రాల కోసం భక్తులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వచ్చింది.

### నేడు శ్రీరామ మహాపట్టాభిషేకం

కల్యాణం అనంతరం ఒక్క రామయ్యకు మాత్రమే నిర్వహించే విలక్షణ ఉత్సవం మహాపట్టాభిషేకం. ఏటా శ్రీరామ నవమి మరుసటి రోజు జరిగే ఉత్సవాన్ని శ్రీరామ మహాపట్టాభిషేకంగా పేర్కొంటారు. ఇందులో భాగంగా శ్రీరాముడికి ఆభరణాలతో పాటు రాజదండం, రాజముద్రిక, ఛత్రం, శంఖు, చక్రాలు, కిరీటం ధరింపజేస్తారు. సోమవారం నిర్వహించే ఈ పట్టాభిషేకానికి భద్రాచలం దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శ్రీరామ మహాపట్టాభిషేకానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

# పంబన్ వంతెన జాతికి అంకితం

(మొదటి తరువాయి)

డిఎంకెపైనా ఆరోపణలు గుప్పించారు. వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి మోడీ సూచించారు. తమిళ భాష కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకునే కొందరు నాయకులు తమ సంతకాలను తమిళంలో చేయకపోవడంపై ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కనీసం సంతకాలనైనా తమిళంలో చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ప్రతిగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందిస్తూ ‘ముందు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై ప్రజల్లో నెలకొన్న భయాలను పోగొట్టండి’ అంటూ కౌంటర్ ఇచ్చారు.

పంబన్ వంతెన అత్యాధునిక ఇంజినీరింగ్ సాంకేతికతో నిర్మించారు. 110 ఏళ్ల క్రితం నాటి వంతెన స్థానంలో నిర్మించిన ఈ నూతన వంతెనకు 2019 మార్చి 1న శంకుస్థాపన చేశారు. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ నిర్మించిన ఈ వంతెన దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన కావడం విశేషం. దీని పొడవు 2.08 కిలోమీటర్లు. వంతెన ప్రారంభించిన కార్యక్రమంలోనే రామేశ్వరం-తాంబరం మధ్య నూతన రైలును కూడా మోడీ ప్రారంభించారు. ఇదే కార్యక్రమంలో తమిళనాడు -ఆంధ్రప్రదేశ్ మధ్య నాలుగు లైన్ల జాతీయ రహదారికి కూడా మోడీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మోడీతో పాటు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తంగం తెన్నరసు పాల్గొన్నారు.

### దక్షిణాది రాష్ట్రాల హక్కులు కాలరాయొద్దు : స్టాలిన్

జనాభా నియంత్రణకు విశేష కృషి చేసిన దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్ ద్వారా సీట్లు తగ్గించి మోసం చేయవద్దని ప్రధాని మోడీని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. ఉదగమండలం ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో ఆధునీకరణ కార్యక్రమాలను ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ డిలిమిటేషన్ ప్రక్రియపై తమిళనాడు, ఇతర దక్షిణాది రాష్ట్రాల ప్రజల్లో నెలకొన్న భయాలను తొలగించాలన్నారు. జనాభాను విజయవంతంగా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గకుండా చూడాలన్నారు. డిలిమిటేషన్ ప్రక్రియపై పార్లమెంట్ సీట్లు తగ్గడంపై మాత్రమే కాకుండా, మా హక్కులు, భవిష్యత్ శ్రేయస్సు గురించి కూడా ఆందోళన కలిగిస్తుందని స్టాలిన్ తెలిపారు. రామేశ్వరంలో జరిగే కార్యక్రమానికి తాను హాజరు కాలేనని మోడీకి ముందుగానే తెలియజేసినట్లు వెల్లడించారు. దేశమంతటికి సామాజిక న్యాయం జరిగేలా డిఎంకె కృషి చేస్తోందని స్టాలిన్ తెలిపారు. డిఎంకె ఎంపీలు నియోజకవర్గం, రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న చర్యలను దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కాబట్టే, తమిళనాడుకు పార్లమెంట్ సీట్ల సంఖ్యను తగ్గించడానికి కుట్ర పన్నుతున్నారని స్టాలిన్ విమర్శించారు. ఈ ‘డిలిమిటేషన్’ కుట్రకు వ్యతిరేకంగా గళం విప్పిన తొలి రాష్ట్రం తమిళనాడేనని ఆయన పేర్కొన్నారు.

# త్వరలో ‘ఒకే రాష్ట్రం- ఒకే ఆర్ఆర్‌బీ’

(మొదటి తరువాయి)

కార్యాచరణ త్వరలోనే చేపట్టనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు, యూపీలో 3, బీహార్, గుజరాత్, జమ్ముకశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లలో రెండేసి చొప్పున ఆర్ఆర్‌బీలు ఉన్నాయి. ఆర్థిక శాఖ రోడ్‌మ్యాప్ ప్రకారం వీటిలో 15 ఆర్ఆర్‌బీలను విలీనం చేస్తారు. ఇక తెలంగాణ విషయానికొస్తే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ), తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మధ్య రాష్ట్ర విభజనకు సంబంధించిన ఆస్తులు, అప్పుల వివాదం ముగిసిందని అధికారులు చెప్పారు. ప్రస్తుతం ఆర్ఆర్‌బీల్లో 50 శాతం వాటా రిజర్వ్ బ్యాంక్ కలిగి ఉండగా, 35% సంబంధిత స్పాన్సర్డ్ బ్యాంక్‌లు, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు కలిగి ఉన్నాయి.

# దమ్ముంటే బీసీ బిల్లుపై మోడీని ఒప్పించాలి

(మొదటి తరువాయి)

ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బీజేపీ నేతలు బీసీల ధర్నాకు మొహం చాటేశారని విమర్శించారు. సొంత పార్టీ నేతలే సంజ య్ వైఖరిపై గుర్రుగా ఉన్నారని దుయ్యబట్టారు. కేంద్రమంత్రి అన్న సంగతి మర్చిపోయి దిగజారుడు వ్యాఖ్యలు చేయవద్దని.. బాధ్యత గల కేంద్రమంత్రిగా వ్యవహరించాలని హితవు పలికారు. బండి సంజయ్ ఆదివారం ఉదయం సీఎం రేవంత్ రబ్బరు స్టాంప్ సీఎంలా మారారని వ్యాఖ్యానించారు. క్యాబినెట్ విస్తరణ ఏఐసీసీ చేతిలో ఉండటమేంటని, సచివాలయం నుంచి ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ రివ్యూ చేయడమేంటని ప్రశ్నించారు.

# అమెరికాలో నిరసన జ్వాలలు

(మొదటి తరువాయి)

పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ యంత్రాంగానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. నినాదాలతో హోరెత్తించారు. ఈ చర్యలతో వారు తమ ఆగ్రహావేశాలను వెలిబుచ్చారు. తన,మన అనే తేడా లేకుండా ప్రపంచ దేశాలన్నింటిపైనా వరుసగా సుంకాలు పెంచుతూ టారిఫోన్మాదంతో రెచ్చిపోతున్న ట్రంప్ తీరును, డోజ్ పేరిట ఉద్యోగాలను, ఉపాధి అవకాశాలను కుదించివేస్తున్న మస్క్ వైఖరిని నిరసిస్తూ పెద్ద పెట్టన ఈ ఆందోళనల్లో అమెరికన్లు నినదించారు. ‘హ్యాండ్స్ ఆఫ్’ అనే ఈ నిరసన కార్యక్రమాన్ని మూవ్ ఆన్, ఇన్‌డివిజబుల్, ది ఉమెన్స్ మార్చ్, కార్మిక సంఘాలు, ఎల్‌జీబీటీక్యూప్లస్, న్యాయవాదులు, అనుభవజ్ఞుల సంస్థలు వంటి 150కి పైగా గ్రూపుల సంకీర్ణం నిర్వహించింది. ట్రంప్ మొదటి పదవీకాలంలో ఎదురైన అనుభవాల నేపథ్యంలో అప్రమత్తమై ప్రస్తుతం ఈ ఆందోళనలను జరిపింది. యూఎస్‌లోని అన్ని 50 రాష్ట్రాలతో పాటు యూరప్‌లోని బెర్లిన్, లండన్ వంటి కీలక నగరాల్లోనూ ఆందోళనకారులు నిరసనలు నిర్వహించారు. ‘హ్యాండ్స్ ఆఫ్’గా పిలవబడే ఈ ప్రదర్శనలు.. ట్రంప్ శ్వేత సౌధంలోకి అధ్యక్షులుగా మళ్లీ అడుగుపెట్టిన తర్వాత నిరసనకారుల నుంచి ఎదురైన అతిపెద్ద ప్రతిఘటన ఇదే కావటం గమనార్హం.

### ట్రంప్ నిర్ణయాలపై ఆగ్రహం

యూఎస్‌లోని ట్రంప్ యంత్రాంగం తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలపై ఆందోళనకారులు నిరసనలు చేశారు. ఇందులో ఫెడరల్ వర్క్‌ఫోర్స్‌లో భారీ తొలగింపులు, అబార్షన్ ఆంక్షలు, ట్రేడ్ టారిఫ్‌లు, ప్రజాసేవలను నిలిపివేయటం వంటివి ఉన్నాయి. యూఎస్‌లోని యాంకరేజ్ నుంచి అట్లాంట వరకు.. ప్రదర్శనకారులు ట్రంప్ పాలనలో పెరుగుతున్న నిరంకుశత్వం, పడిపోతున్న జీవన ప్రమాణాల గురించి హెచ్చరించే సంకేతాలను ప్రదర్శించారు. ”ఈ దారుణమైన పాలన ప్రపంచవ్యాప్తంగా మన మిత్రదేశాలను కోల్పోయేలా చేస్తున్నది. ఇక్కడ స్వదేశంలోని ప్రజలకూ హాని కలిగిస్తోంది” అని నిరసనకారుడు డయాన్ కోలిఫ్రాత్ (64) అన్నారు. ఆయన న్యూహాంప్‌షైర్ నుంచి 100 మందితో కలిసి వాషింగ్టన్‌లో నిరసన తెలియజేసేందుకు రావటం గమనార్హం.

# నేడు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

(మొదటి తరువాయి)

ఎన్నికయ్యారు. సోమవారం ఉదయం మండలి ఆవరణలో చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే కోటా కాంగ్రెస్ సభ్యులు అద్దంకి దయాకర్, విజయశాంతి, కేతావత్ శంకర్‌నాయక్, సీపీఐ సభ్యుడు నెల్లికంటి సత్యం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కొమురయ్య, శ్రీపాల్‌రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రమాణస్వీకారం చేయనున్నారు. బీఆర్ఎస్ సభ్యుడు దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు మండలి అధికారులు వెల్లడించారు.

# వృద్ధి రేటులో 2వ స్థానంపై సిఎం హర్షం

(మొదటి తరువాయి)



రాష్ట్రాల వృద్ధి రేటుకు సంబంధించిన నివేదిక విడుదల చేసిందన్నారు. ఈ నివేదికలో తమిళనాడు 9.69 శాతంతో మొదటి స్థానంలో నిలిచిందని, రాష్ట్రం 2023-24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన దాని కంటే 2.02 శాతం అధికంగా 8.21 శాతం వృద్ధి నమోదు చేసిందని వెల్లడించారు. దీంతో ‘ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్’ అంటూ ముఖ్యమంత్రి పోస్ట్ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగానే రాష్ట్రం కష్టాల నుంచి వృద్ధి స్థితికి చేరుకుందని చెప్పారు. ఈ పురోగతి వ్యవసాయం, తయారీ, సేవల రంగాల్లో ప్రగతితోపాటు, ఐటి, ఎలక్ట్రానిక్స్ ఆటోమొబైల్స్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించడంతో సాధ్యమైందని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ప్రజల సమిష్టి విజయమని చెప్పారు. ఉజ్వల భవిష్యత్తు నిర్మాణాన్ని ఇదే విధంగా భవిష్యత్తులోనూ కొనసాగిద్దామన్నారు.

ఎడిటర్ : గడ్డం నాగరాజు RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# నేత్రపర్వంగా పట్టాభి సీతారాముల కళ్యాణం





-శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువులు నిర్వహించిన వేద పండితులు
-మంగళ హారతులతో తరలివచ్చిన మహిళలు
-కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర



**గణపురం, ఏప్రిల్ 06 తరంగాలు:** మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కన్నుల పండుగ గా శ్రీ పట్టాభి సీతారామ కళ్యాణం నిర్వహించారు. వేద పండితులు గోవర్ధన దుర్వాస ఆచార్యులు, శ్రీనివాసచార్యులు, గీతా భవన్ అరుణ్ లు శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువులు నిర్వహించగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల పెల్లి గోవర్దన్ గౌడ్ లలిత దంపతులు, ధర్మకర్తలు, జంగిలి శ్రీనివాసరావు దంపతులు కూర్చున్నారు. పట్టాభి సీతారామ కళ్యాణానికి పెద్ద సంఖ్యలో మహిళలు మంగళహారతులతో తరలివచ్చి స్వామివారికి కళ్యాణ తలంబ్రాలు సమర్పించారు. ఆలయకమిటీ, శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.

## కొరటికల్ గ్రామంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామం ఆదివారం రోజున బీజేపీ 45 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద బూత్ అధ్యక్షులు కోల సోమేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలన్నారు. జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ,దిన్దయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, మండల కార్యదర్శి రాగటి సురేష్, యువ మోర్చ మండల నాయకులు నవీన్, మోటె సాయి కుమార్, సొప్పరి రాజు, సొప్పరి సాయి కుమార్, అజయ్, హరీష్, మహిళలు శోభ, రుక్కమ్మ, బక్కమ్మ,అంజమ్మ, ఇందిరమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రేణికుంటలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం






**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రేణికుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా బిజెపి జెండా ఆవిష్కరించారు. మండల కో కన్వీనర్ ఐరేణి శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామంలో చింతలపురి రాంరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించిన అనంతరం బూత్ అధ్యక్షులు కోరుకొప్పుల అంజయ్య, బండి శ్రీశైలం ఆధ్వర్యంలో దుర్గమ్మ గుడి వద్ద బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి గ్రామ మాజీ సర్పంచ్ బూర్గు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావం చెందిందని ఎందరో నాయకులు అంకితభావంతో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడినా ఫలితంగా 3 వ సారి కేంద్రంలో పరిపాలన అందిస్తున్నామని ,భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక జటిలమైన సమస్యలకు 370 ఆర్టికల్ ,భవ్యమైన రామ్ మందిర్ నిర్మాణం, త్రిబుల్ తలాక్, వాక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు సునాయాసనంగా పరిష్కరించడం మోదీ ఘనతగా చెప్పుకోవచ్చును. దేశంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పాటు కావడం జరిగింది. కానీ ఈనాడు అప్పుల రాష్ట్రంగా పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం,16 నెలలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కారణం. నేడు భూములు అమ్మితే గాని ప్రభుత్వం నడపలేని దుస్థితిలో ఉన్నది. ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ ఏర్పడాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారుపల్లిలో శ్రీ రామ నవమి వేడుకలు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో ఆదివారం రోజున ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కుటుంబ సమేతంగా శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తన స్వగ్రామమైన పారుపల్లి గ్రామంలో శ్రీ రామ నవమి సందర్భంగా స్వామి వారి కళ్యాణంలో కుటుంబ సమేతంగా ఊరి ప్రజలతో పాల్గొనడం ఏంతో సంతోషదాయకంగా ఉందని బిక్షమయ్య గౌడ్ అన్నారు.

## ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం రోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆలేరు పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి సన్నిధిలో సీతారాముల కళ్యాణం

బుద్ధారం లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు.
కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు





**గణపురం, ఏప్రిల్ 06 తరంగాలు:** మండలంలోని బుద్ధారం గ్రామంలో కొలువైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు పాల్గొని కళ్యాణ క్రతువులు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ వేడుకలను వేద పండితులు శేషం శేషాచార్యులు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు తరలివచ్చారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మజ్జిగ-బెల్లం పానకం వితరణ





**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 5,(తరంగాలు):** మండల కేంద్రంలోని రామాలయం వద్ద జరిగిన శ్రీ రామ నవమి కళ్యాణ వేడుకలలో పాల్గొన్న భక్తులకు ఆర్యవైశ్యులు మజ్జిగ-బెల్లం పానకం వితరణ గావించారు. మండే ఎండలలో రాములవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో తమ వంతుగా చల్లని మజ్జిగ,బెల్లం పానకంను పంపిణీ చేసినట్లు అంచూరియుగందర్ ,దాంశెట్టిసోమన్న, ఇమ్మడి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గందె సోమన్న, శ్రవణ్ కుమార్ ,సంతోష్ ,సుధీర్,రాజ్ కుమార్ ,అనీల్ కుమార్, అంచూరి ,శ్రీనివాస్ ,రామయ్య, రమేష్ ,సతీష్ బజ్జూరి ,రమేష్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కన్నుల పండుగలా శ్రీ సీతారాముల కళ్యాణం





**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 6,(తరంగాలు):** మండల కేంద్రం లోని రామాలయం లో శ్రీరామ నవమి సందర్భంగా పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో కల్యాణ వేడుకలో పాల్గొన్న మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ బ్యాంకు డైరెక్టర్ స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మాజీ ఎంపీటీసీ భారతమ్మ దంపతులుఅధ్యంతం శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలో కూర్చుని సంప్రదాయ పద్దతిలో పూజలు నిర్వహించిన మంచాల ఎల్లయ్య దంపతులు జఫర్గడ్ లోని రామాలయంతో పాటు పలుచోట్ల జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న మంచాల ఎల్లయ్య.

## ఆత్మకూరు(ఎం)లో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు పట్టణంలో ఆదివారం రోజున మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి,జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి, బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్, మండల కార్యదర్శి బబ్బూరి శివలింగం గౌడ్, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, రాగటి మచ్చగిరి గౌడ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శబ్బవిస్ నరసింహారావు, బిజెపి నాయకులు పరకాల రాంబాబు గౌడ్, స్వామి, గడ్డం స్వామి ,డాక్టర్ రాజు,ఎలిమినేటి రమేష్ , బీజేవైఎం నాయకులు మజ్జిగ నరేష్, బొజ్జ పవన్ సూర్య, బండారు సాయి, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఘనంగా సీతరాముల కళ్యాణం

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో ఆదివారం రోజు శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఇట్టి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆలేర్ తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాసాయి పేట తాజామాజీ సర్పంచ్ ఒంటెరు సువర్ణ ఇంద్రారెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ వాకిటి కృష్ణ అమృత, దేవాదాయ కమిటీ మెంబర్ కోళ్ల రాములు, మాజి వార్డ్ మెంబర్ బండ పుల్లమ్మ భాస్కర్, గ్రామ శాఖా ఉప అధ్యక్షులు వాకిటి బాబు, గుణగంటి సైదులు, భేతాళ పాండు, సోప్పరి మధు, రాపోల్ విక్రమ్, బిఆర్ఎస్ మహిళా కార్యకర్తలు, గుణగంటి గీత, కోళ్ల కృష్ణవేణి, గుణగంటి స్వాతి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిద్ధాపురంలో ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కళ్యాణం

పట్టువస్త్రాలు సమర్పించిన తాజామాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా దంపతులు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) సిద్ధాపురం గ్రామంలో శ్రీ రామనవమి పండుగను పురస్కరించుకొని శ్రీ భద్రచల సీతారామాలయం మండపంలో అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభావంగా నిర్వహించారు. తాజామాజీ జడ్పీటీసీ సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా దంపతులు శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కళ్యాణ వేడుకలు చూసేందుకు సిద్ధాపురం గ్రామ ప్రజలు తండోపతండాలుగా విచ్చేసి కళ్యాణాన్ని తిలకించారు. తదనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు పానకాన్ని స్వీకరించి అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ ఏనుగు కరుణాకర్ రెడ్డి,ఏనుగు రామలక్ష్మా రెడ్డి, తుమ్మల మురళీధర్ రెడ్డి, నర్సిరెడ్డి, దశరథరెడ్డి, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, సిద్దారెడ్డి, పాపయ్య, బిక్షాపతి, నాగం సత్తిరెడ్డి దెవరపల్లి అజయ్ సేన రెడ్డి, రామభక్తులు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన రచ్చ శ్రీనివాస్



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం పరిధిలోని బాహుపేట – చొల్లేరు బి టి రోడ్డు విషయం గురించి మరియు చిన్నకందుకూరు గ్రామంలోని ప్రజలకు వర్షా కాలంలో వాగు వచ్చినప్పుడు ఎవరైనా కాలం చెందితే, స్మశానానికి కూడా తీసుకుపోలేని పరిస్థితి ,అలగే పరిసర ప్రాంతాలలోని రైతులు వర్షాకాలంలో సరైన రోడ్డు వసతి లేక తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొంటున్నారు. ఈ విషయం గురించి కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని నాంపల్లిలో గల బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లుతో కలిసి మర్యాద పూర్వకంగా కేంద్రమంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్. అనంతరం వారు సానుకూలంగా స్పందిదిస్తూ తక్షణమే రాష్ట్ర ముఖ్య కార్యదర్శితో మాట్లాడి త్వరలోనే మంజూరు చేయుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
వారితో పాటు బిజెపి నాయకులు చిరిగె శ్రీనివాస్, సబ్బురు వీర స్వామి, సముద్రాల నవీన్ కుమార్, గంధమల్ల మహేష్, గంధమల్ల లక్ష్మీనారాయణ, ఎలగందుల మనోహర్,పద్మ నవీన్, లోడే నవీన్,సబ్బురు పెద్దపురం,సబ్బురు శ్రీకాంత్, గుండ్లపెల్లీ మధు,మెరుగు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పట్టణం సైదాపురం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు









-పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబం

-బీర్ల అయిలయ్యకి పువ్వుల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికిన ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మరియు పట్టణంలోని ఐదవ వార్డు అంగడి బజార్ లో ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ వారు శ్రీరామనవమి పండుగ సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ కస్తూరి ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవానికి విచ్చేయుచున్న ఎమ్మెల్యే బీర్లు అయిలయ్యకి పువ్వుల వర్షాన్ని కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సైదాపురం గ్రామంలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ చంద్ర స్వామిని అమ్మవారు సీతమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరాముని కృపవల్ల వర్షాలు సమృద్ధిగా పడాలని స్వామి వారిని కోరుకున్నారు. ఆలేరు నియోజకవర్గం, రాష్ట్రం లోని ప్రజలు అందరు ఈ ప్రజా ప్రభుత్వంలో సుఖఃసంతోషాలతో ఉండాలని స్వామి అమ్మవారిని వేడుకున్నట్లుగా తెలిపారు.

# మృతుడు శ్యామల రమేష్ కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయం

అందచేసిన తిమ్మాపురం యూత్



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఆదివారం రోజున ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన శ్యామల రమేష్ కుటుంబానికి 20 వేల ఆర్థిక సహాయాన్ని తిమ్మాపురం యూత్ సభ్యులు అందచేసారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తుమ్మల శ్రావణ్ రెడ్డి,తోల్పునురి నర్సింహులు గౌడ్, కొస్న నరేష్, కొస్న సత్తిష్, బొంత అనిల్, బొంత పరుశురాములు, బట్టు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన ముస్లిం మత పెద్దలు



**గణపురం, ఏప్రిల్ 06 తరంగాలు:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవంలో ముస్లిం మత పెద్దలు మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు పంపిణీ చేశారు. రామాలయం లో శ్రీ సీతరాముల కళ్యాణానికి వచ్చిన భక్తులకు చెల్పూరు ముస్లిం సోదరులు 550 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గ్రామ ప్రముఖులు ముస్లిం సోదరులు పాల్గొనగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన ముస్లిం పెద్దలకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

# శ్రీ రామచంద్రస్వామి,శ్రీ ఆంజనేయస్వామి ఆలయాలకు మరమ్మతులు

సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించిన గ్రామ నివాసి బయ్యా జ్ఞానేందర్



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తి ఆదేశాల మేరకు సాయిగూడెం వాసి బయ్యా జ్ఞానేందర్ సొంత ఖర్చులతో సాయిగూడెం గ్రామంలో ఉన్న శ్రీరామచంద్ర స్వామి మరియు శ్రీ ఆంజనేయ స్వామిల గుడుల మరమ్మతులకు సాయిగూడెం గ్రామనికి చెందిన బయ్యా జ్ఞానేందర్ 1లక్ష రూపాయలు ధర్మ జాగరణ కమిటీ గౌరవ అధ్యక్షులకు అందచేసారు . నిర్మాణం పూర్తి అయిన సందర్బంగా బయ్యా జ్ఞానేందర్ ని కమిటీ గౌరవ అధ్యక్షులు రావి మధుసూదనరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉదరి రాములు, ఉప అధ్యక్షులు గంగాధరి ఉపేందర్, మరియు కమిటీ సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో బయ్యా జ్ఞానేందర్ ని సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సాయిగూడెం గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభిరామాలయంలో మహా అన్నదానం





**గణపురం, ఏప్రిల్ 06 తరంగాలు:** శ్రీరామనవమిని పర్వ దినాన్ని పురస్కరించుకుని గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం గణపురం వాస్తవ్యులు పింగిలి రమేష్ రెడ్డి సూర్యమ్మ,ల కుమారుడు,కోడలు పింగిలి సాధన రెడ్డి, దీప్తి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీరామనవమిని పురస్కరించుకొని పింగిలి కుటుంబ సభ్యులు మహా అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీరామనవమి సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవం అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం





-పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ దంపతులు.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06 (తరంగాలు)**
ఆదివారం నాడు అంగరంగ వైభవంగా సీతారాముల వారి కల్యాణ మహోత్సవం. స్థానిక శాసనసభ సభ్యులు డా. భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి, పాల్గొన్నారు. స్థానిక మహబూబాబాద్ సీతారాముల వారి దేవాలయం వద్ద స్థానిక శాసనసభ సభ్యులు డా. మురళి నాయక్ దంపతులు సీతారాముల వారికి పట్టు వస్త్రాలను ముత్యాల తలంబ్రాలను సమర్పించినారు. సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి మహబూబాబాద్ పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అట్టి కల్యాణాన్ని వీక్షించినారు. పుణ్య దంపతులైనటువంటి సీతారాముల వారి యొక్క కళ్యాణాన్ని తమ చేతుల మీదుగా నిర్వహించడం తమకు భగవంతుని ఇచ్చినటువంటి వరంగా స్థానిక ఎమ్మెల్యే దంపతులు ఎంతో పోషించారు. రాములవారి ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన ఈ సీతారాముల కళ్యాణ మహోత్సవం మరియు ఊరేగింపుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాములవారిని దర్శించుకోవడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రెండింతలు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తి పర్వాశాలకు లోను కావడం జరిగింది. కష్టసుఖాలను సమదృష్టితో చూడగలిగే స్థిత ప్రజ్ఞత, కర్తవ్య పాలన, ధర్మనిరతి మూర్తీభవించిన శ్రీరాముని చల్లని దీవెనలు రాష్ట్ర మరియు మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డా. మురళీ నాయక్. శ్రీరాముల వారి యొక్క గొప్పతనం వారి యొక్క పరిపాలన అందరికీ ఆదర్శనీయమని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, మీడియా మిత్రులు, పోలీస్ సిబ్బంది అందరికీ మరియు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# గోవింద క్షేత్రములో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06 (తరంగాలు)**
మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్ గ్రామంలో గోవింద క్షేత్రము శ్రీవారి దేవస్థానంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం. ఈ కళ్యాణాన్ని యాస వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు విష్ణు స్వామి ఈ కళ్యాణాన్ని నిర్వహించారు. స్వస్తిశ్రీ శ్రీ విశ్వావసు సంవత్సర చైత్రమాసం ఉత్తరాయణం శుక్లపక్షం ఆరవ తేదీ ఆదివారం ఉదయం 11.52 నిమిషములకు పునర్వాస నక్షత్రయుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ శుభ ముహూర్తమున నిమి వంశోద్భవులు, మిథిలా నగరాధిపతి శ్రీశ్రీశ్రీ జనక మహారాజు పుత్రిక అయోనిజ శ్రీ మహాలక్ష్మి స్వరూపిణి అయిన శ్రీ సీతా మహాలక్ష్మి రఘువంశోద్భవులు, అయోధ్య నగరాధిపతి శ్రీశ్రీశ్రీ దశరథ మహారాజు పుత్రుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణ స్వరూపుడు శ్రీరామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ముత్యాల తలంబ్రాలతో సన్నాయి మేళ తాళాలతో అశేష భక్తులు కళ్యాణాన్ని తిలకించారు కళ్యాణ క్రతువు అనంతరం హాజరైన భక్తులందరికీ వేద పండితులచే స్వామివారి ముత్యాల తలంబ్రాలు మరియు అన్నదాన ప్రసాదం వితరణ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సి ఐ సర్వయ్య తన కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు అలాగే చిన్న వెంకటరెడ్డి, మద్ది వెంకటరెడ్డి, వేముల కృష్ణ, జక్రిపోతుల వెంకన్న, తండా సందీప్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు




**చెన్నారావుపేట ఏప్రిల్ 6 (తరంగాలు)**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా శ్రీ సీతరాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల వారి కళ్యాణంలో పురం చంద్రకళ-శివకుమార్, నీరటి భాగ్యలక్ష్మి-రవి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామస్తులంతా కలిసి పలు పూజా కార్యక్రమాలు చేశారు. కళ్యాణం అనంతరం దాతల సహకారంతో వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శివకృష్ణమాచార్యులు, దేవాలయ కమిటీ సభ్యులు ఉప్పుముతుల లింగమూర్తిచారీ,గడ్డంలింగమూర్తి, ఇందూరి కొమురయ్య, అంబీరు వీరయ్య, ఇతర కమిటీసభ్యులు. గ్రామస్తులు మాజీ డైరెక్టర్ ఎడ్ల మంజుల-నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల శోభ-తిరుమలేష్, మాజీ ఉప సర్పంచ్ మండల నరసింహారాములు, దొంగల కట్టయ్య, మైదం రాకేష్, కాసుల శ్రీనివాస్, బాణాపురం రాజేందర్, ఆవుల రాములు, గడ్డం సుమన్, మండల అనిల్, కర్రే రమేష్, పరికి అనిల్, ఉప్పుల యుగేందర్, ఎడ్ల కోమల్ రెడ్డి, కటి రాజేందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం

**కుటుంబ సభ్యులతో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మరియు పట్టణం ఆదివారం రోజున ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బాపు,అంబెడ్కర్, రాజ్యాంగన్నీ చేతిలో పట్టుకొని ప్రజలకు వాటి విలువలను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆతర్వాత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ వన్ రామ్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**గణపురం, ఏప్రిల్ 06 తరంగాలు:**
గణపురం మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ను బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆవిష్కరించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి హాజరయ్యారు. మండల కేంద్రంతో పాటు ధర్మారావుపేట, బస్వరాజు పల్లి గొల్లపల్లి పాపయ్యపల్లి, ఎస్సీ కాలనీ చెల్పూరు బస్టాండ్ లో పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్ రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య కన్వీనర్ ప్రవీణ్ కో కన్వీనర్ లు రాజశేఖర్, రాజిరెడ్డి నాయకులు మంద మహేష్,నరేందర్, దేవేందర్, వంశీ, రాజు, భార్గవ్, తిరుపతి, రమేష్, రాజేందర్, రాజానర్సు, శివ, రమేష్, రామారావు, సాయి, రాజశేఖర్,భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా



**మిడ్జిల్. ఏప్రిల్ 6 తరంగాలు ప్రతినిధి.**
మిడ్జిల్ మండలంలో బిజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ జెండాను ఎగురవేశారు.భాజపా 45వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు రెండు సీట్లతో మొదలై ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించి భారతదేశ పునర్నిర్మానంలో నిర్మాణాత్మక, విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని ముందుకు నడిపిస్తూ, విశ్వగురు స్థానాన్ని తిరిగి పొందాలన్న ఏకైక లక్ష్యంతో ముందుకు సాగుతున్న భాజాపాకు శిరసు వంచి వినమ్ర పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, నరేందర్, వెంకటయ్య,బుచ్చయ్య,నవీన్, రాహుల్ నాయక్, విష్ణు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగా వైభావంగా సీతారాముల కళ్యాణం

### భక్తులకు అన్నదానం చేసిన మర్రి గురువయ్య అనిత దంపతులు





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో శ్రీ రామనవమిని పురస్కరించుకొని శ్రీ సీత రామాలయ మండపంలో అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభావంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కళ్యాణ వేడుకలు చూసేందుకు గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామస్తులు తండోపతండాలుగా విచ్చేసి కళ్యాణాన్ని తిలకించారు. తదనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు పానకాన్ని స్వీకరించిన భక్తులకు అన్నదానం చేసిన మర్రి గురువయ్య అనిత దంపతులు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామభక్త కమిటీ ఆధ్వర్యంలో కమిటీ పెద్దగా తండా నర్సింహ్మ,తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి,తాజామాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి,ఎదుళ్ళ మల్లారెడ్డి, సోలిపురం నర్సింహారెడ్డి, లోడి ఆనంద్,సోలిపురం వెంకట్ రెడ్డి, సోలిపురం వెంకట్ రెడ్డి,నోముల మల్లయ్య,ప్రతాపరెడ్డి,గుణవేణి స్వామి, సోలిపురం నర్సింహా రెడ్డి,సామ నరేందర్ రెడ్డి,డీలర్ వెంకటేష్, పొడుగు వెంకటేష్, లోడి శ్రీహరి, శోభన్ బాబు , పెసరికాయల నర్సిరెడ్డి, సుదర్శన్, శ్రీనివాస్,ప్రశాంత్ రెడ్డి, రవికుమార్, మణికాంత్, రాజశేఖర్, గోపీనాథ్, నవీన్,నరేష్, రామభక్తులు, గ్రామప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06**
(తరంగాలు) మహబూబాబాద్ పట్టణ కేంద్రం రామచంద్రాపురం కాలనీలో 30వ శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం నిర్వహించినారు. శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం ట్రస్ట్ అధ్యక్షులు సోమ రాంబాబు ఆధ్వర్యంలో ఈ కళ్యాణోత్సవాన్ని అంగారంగా వైభవంగా మంత్రోచ్చానాల తో సన్నాయి వాయిద్యాలు ఆదివారం 6 తేదీన ఉదయం ఆరు గంటలకు సుప్రభాత సేవ ఎనిమిది గంటలకు స్వామివారి అమ్మవార్ల ఊరేగింపు 9 గంటలకు ఎదుర్కొలు మధ్యాహ్నం 12 గంటల ఒక నిమిషానికి స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వవసు నామ సంవత్సర చైత్ర శుక్ల నవమి పుష్యమి నక్షత్రయుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ శుభముహూర్తాన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించినారు. ఈ కళ్యాణం ఉత్సవంలో కొణతం మసూదన్ రెడ్డి, అంబాల లక్ష్మయ్య, శ్రీరంగం శోభన్ దంపతులు తో అర్చకులు అంతయ్య స్వామి నిర్వహించినారు. ఈ కళ్యాణానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మాజీ వార్డ్ కౌన్సిలర్ పోతరాజు, బుజ్జి వెంకన్న, ఉపాధ్యక్షులు కొండ్ల వెంకటేశ్వర్లు, నాగుల రవి, బవిరి శెట్టి అశోక్ సుమారు 800 మంది పురుషులు,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు





శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవా ఉత్సవ పోషకులు మురారిశెట్టి జ్యోతి-కిషన్ దంపతులు





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు పట్టణంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం రోజు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా మురారిశెట్టి జ్యోతి-కిషన్ దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరాముని కళ్యాణం తిలకించారు.వారందరికీ కూడా ఆ రామయ్య ఆశీస్సులు ఉండాలని వేద పండితులు ఆశీర్వాదాలు ఇచ్చారు. భక్తులందరి తీర్థ ప్రసాదాలు అందచేయగా స్వీకరించారు.ఈ కార్యక్రమం అనంతరం మురారిశెట్టి జ్యోతి-కిషన్ గుప్తా దంపతులు కళ్యాణానికీ హాజరైన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు యాస లక్ష్మారెడ్డి,తుమ్మల మురళీదర్ రెడ్డి, బీసు చందర్ గౌడ్,గజరాజు కాశీనాథ్, జన్నాయికోడే నగేష్, పోతగాని మల్లేశం,రచ్చ గోవర్ధన్,పాశం అనంత రెడ్డి, ఏనుగు రాజిరెడ్డి, నాగం సత్తిరెడ్డీ, మహిళ నాయకులు ప్రతికంఠం హేమలత రాజు,సోలిపురం అరుణ, పాశం వినోద,యాస మానస,యాస అంజమ్మ, రోహిణి, రుక్మిణీ,తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉత్సవ పోషకులను శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం చైర్మన్ గుండెగానీ ఐలయ్య గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ చైర్మన్ మాట్లాడుతూ శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు.శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతియొక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## వైభవంగా శ్రీరామచంద్రుడి కళ్యాణ మహోత్సవం..





-కేసముద్రంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు
-మంగళ హారతులతో తరలివచ్చిన మహిళలు



**కేసముద్రం,ఏప్రిల్ 06, (తరంగాలు)**
కేసముద్రం మండల కేంద్రం ఉప్పరపల్లి రోడ్డు లో గల స్థానిక హనుమత్ నవగ్రహ కాశీ విశ్వేశ్వర సహిత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కేసముద్రం మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అర్పణ పెళ్లిలో మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, అమీనాపురం గ్రామంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ధన్న సరి గ్రామంలో కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, పలు గ్రామాలలో ఆదివారం శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఉదయం 10:30కు ఉత్సవ విగ్రహ మూర్తులను శోభాయాత్రగా దేవాలయం వద్దకు తీసుకెళ్లి పురోహితులు తుమ్మనపల్లి కేదారీశ్వరా చార్యులు వేద మంత్రోచ్ఛరణల నడుమ కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి మారగాని శ్రీనివాస్ దంపతులు, బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకన్న, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ సంఘం బాధ్యులు బోగోజు నాగేశ్వర చారి, తంగెళ్ళపల్లి భాస్కర్, వేణుగోపాల చారి, రవి, శ్రీనివాస్, దేవాలయ అర్చకులు సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రాములోరి కళ్యాణం



రెడ్యాల లో ఆధ్యాత్మిక శోభ.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06 (తరంగాలు)**
మహబూబాబాద్ మండలంలోని, రెడ్యాల గ్రామంలో, గల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ రామనవమి పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణం ను కనులపండువగా నిర్వహించారు. ఉదయం భద్రాచలం లో అభిజిత్ లగ్న ముహూర్తం లో రాములోరి కళ్యాణమహోత్సవం జరుగగా, అదే ముహూర్తం లో రెడ్యాల గ్రామంలో జీలకర్ర బెల్లం కార్యక్రమంను వేద మంత్రోచ్ఛరణ ల మధ్య వేద పండితులు నిర్వహించారు. వ్యవసాయ రైతులకు దేవదేవుడి కల్యాణం తిలికించేందుకు వీలుగా సాయంత్రం రాములోరి కల్యాణం గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి దంపతులు రాములోరి కళ్యాణమును ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు,రైతులు సుభిక్షంగా ఉండాలని,లోక కళ్యాణం కోసం గ్రామములో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైష్ణవ అర్చకులు దేశ్ ఖాన్ స్వామి,గ్రామ రామాలయం అర్చకులు కృష్ణ కిషోర్ త్రిపాఠి, నర్సింగ శ్రీనివాస్, సత్తి రెడ్డి,సురేందర్ రెడ్డి, మల్లయ్య,యాదగిరి,రాజవర్ధన్ రెడ్డి, నూకల వెంకటయ్య పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శ్రీసీతారామచంద్రుల కళ్యాణం





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బోనగిరి పట్టణంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్రుల కళ్యాణం జరిగింది. హనుమాన్వాడలో దేవాలయం చైర్మన్ కుక్కదూకు అశోక్ అలాగే హనుమాన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమం సిఐ సురేష్ కుమార్, ఎస్సై కుమారస్వామి అన్నప్రసాదం ప్రారంభించినారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ , కొలుపుల అమరేందర్, దిడ్డికాడ నరసింహారావు, కొలుపుల వివేక్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, నరాల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జంగిటి వినోద్ కుమార్, ప్రధాన పూజారి రామగిరి కోటేశ్వరరావు శర్మ , గీశా ఆనంద్, జంగిటి సంతోష్, టేకుల మహిపాల్ రెడ్డి, బొక్క నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కుక్క దూగు పద్మావతి,డి భగత్, కుక్కదూ లతా శ్రీ, యాట వెంకటేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్, దేవాలయ ధర్మకర్తలు కోటేష్ పంతులు, కానుగంటి ప్రేమ్ కుమార్,ఆకుల శివ నాగేందర్, ఉగ్గి బాలరాజ్, వడ్డే జ్యోతి,హనుమాన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం గొర్ల సన్నీ, గొర్ల నాని, మహేందర్ రెడ్డి,వేములకృష్ణ ,జోగు మహేష్, వెంకటేష్,ఆకుల మురళి,బర్ల పోచయ్య, గౌలికార్ దర్శన్, పూజారి శివరాత్రి ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై కల్వకుర్తి పోలీసుల మెరుపు దాడి...

**రూ.96,240 నగదు తో పాటు కారు ఫోన్లు స్వాధీనం...**



**కల్వకుర్తి.ఏప్రిల్ 6 తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలో విచ్చలవిడిగా లక్షలు పెట్టి పేకాట ఆడుతున్నారు.పేకాట ఆడుతూ పట్టుబడిన వ్యక్తులు రాజకీయ నాయకుల అండదండతో బెయిల్ తీసుకొని ఒక స్థలంలో దొరికితే మరొక్క స్థలం ఎంచుకొని లక్షల్లో పేకాట ఆడుతున్నారు. కల్వకుర్తి పట్టణంలోని నమ్మదగిన సమాచారం మేరకు కల్వకుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఒక ఇంటిలో తనిఖీ చేయగా ఆరుగురు వ్యక్తులు పేకాటఆడుతూపట్టుబడినారు 1) క్రాంతి గౌడ్ 2) సుమంత్ గౌడ్ 3) వంశీకృష్ణ 4) సత్యనారాయణ యాదవ్ 5) పరుచూరి శ్రీను 6) విక్రం అలియాస్ విక్కీ వారి వద్ద నుండి 96, 250 మరియు ఆరు సెల్ఫోన్లు, పేక ముక్కలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము.ఇకపై ఎవరైనా కల్వకుర్తి పట్టణంలో జూదం ఆడిన ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ఘనంగా సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బండ సోమవారం గ్రామంలోని స్థానిక సాయిబాబా మందిరంలో గత దశాబ్ద కాలంగా రావి సుమలత వెంకట్ రెడ్డి , రావి లిఖిత శ్రీనివాస్ రెడ్డి , ఆలయ కమిటీ చైర్మన్ రావి శ్రీహిత రాజేందర్ రెడ్డి , కాటిక అనుజ రాణి జంగయ్య దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గత దశాబ్ద కాలంగా సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బురుగు లక్ష్మారెడ్డి , భగవంతు రెడ్డి , నల్లమాసు అశోక్, గుండేటి హరిబాబు, జంగయ్య , భాస్కర్ , మజ్జిగ రాజు, కనకయ్య , సంతోష్ , కాటిక రమేష్ , వంగపల్లి శ్రీనివాస్ , నల్ల మాస స్వామి , ఇస్తారి , బాలరాం , గ్రామ ప్రజలు , భక్తులు , కమిటీ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సీతారాముల కల్యాణ మహోత్సవం



**తరంగాలు కూకట్ పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ లో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ గా జరిగింది. ఆదివారం శ్రీరామ నవమి పురస్కరించుకొని డివిజన్ పరిధిలో ని పిజేఆర్ నగర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు కల్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ ముఖ్యఅతిధిగా పాల్గొని సీత రాములకు దర్శించుకుని సమస్త మానవాళి సుఖసంతోషాలతో అష్టశ్వర్యలతో తులతూగాలని, డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని కోరుకొని, అందరికి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సంగమేష్, ఆగ్రావాసు, సుధాకర్, మహేష్, తరుణ్, కాలనివాసులు గోపి, టీ.నర్సింహా, శివ, నాగయ్య, నవీన్,శ్రీపాద్, హరి,వినయ్,సిరాజ్,శ్రీనివాస్,బన్నీ,నర్సింహా,వేణు,జాని రామ భక్తులు, టీ పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**నర్సింహుల పేట ఏప్రిల్ 6 (తరంగాలు)**
నర్సింహుల పేట మండలం, రామన్న గూడెం గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా శ్రీ సీతరాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.శ్రీ సీతారాముల వారి కళ్యాణంలో కొత్త యాదగిరి రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామస్తులంతా కలిసి పలు పూజా కార్యక్రమాలు చేశారు. కళ్యాణం అనంతరం దాతల సహకారంతో వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో అర్చకులు నర్సింహా చారి దేవాలయ కమిటీ సభ్యులు కొండ్రెడ్డి వెంకట రంగారెడ్డి, ఎల్లా రెడ్డి,మాజీ సర్పంచ్ బోడపట్ల నర్సయ్య ,దారం శ్రీను, మైబు రెడ్డి, మహి యూత్ క్లబ్ సభ్యులు ఉపేందర్, అర్జున్,రవి ఉమేష్, సురేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దికి హనుమాన్ శోభాయాత్ర ఆహ్వాన పత్రిక అందజేత




**నర్సంపేట ఏప్రిల్ 06 తరంగాలు :**
నర్సంపేట పట్టణంలో ఈ నెల 12వ తేదీన విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన వీర హనుమాన్ శోభాయాత్ర ఆహ్వాన పత్రికను నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి శోభాయాత్ర బాధ్యులు ఆదివారం అందజేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కన్వీనర్ మెరుగు శోభన్ వెంకటేష్ మల్యాల రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06 (తరంగాలు)**
మాజీ జాతీయ కోకో క్రీడాకారుడు, మా అసోసియేషన్ అధ్యక్షుడు, లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం కుటుంబ సభ్యులతో కలిసి వారి ఇలవేల్పు దైవం శ్రీ కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దర్శనం చేసుకుని గంగరేగి చెట్టు కింద పట్నం వేయించి మొక్కులు చెల్లించుకుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి మల్లిఖార్జున స్వామి పూలమాలతో ఆలయ శాలువాతో లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం ని సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఒక క్వింటా బియ్యాన్ని అందజేసిన కంది కృష్ణ చైతన్య రెడ్డి

**శ్రీ సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను: బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి.**



**చెన్నారావుపేట ఏప్రిల్ 6 (తరంగాలు)**
ఆదివారం చెన్నారావుపేట గ్రామంలో స్వస్తిశ్రీ చాంద్రమానేనా శ్రీ విశ్వవసు నామ సం"ర చైత్ర శు"నవమి 06-04-2025 ఆదివారం నాడు పుష్యమి నక్షత్రయుక్త మిధున లగ్న పుష్కరాంశమున సంపూర్ణ లోక కళ్యాణార్థం అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పులిహోర ప్రసాదం కై ఆలయ కమిటీకి బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ పుణ్య దినాన శ్రీ సీతారాముల చల్లని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడుఉండాలని కోరుకుంటున్నట్టు కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు.

## శ్రీ సాయిమణికంఠ అగ్రో ట్రేడర్స్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవం

ప్రొపరేటర్ తోట కోటేశ్వరరావు



**మఠంపల్లి మండలం తరంగాలు**
మఠంపల్లి మండలంరఘునాధపాలెం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మణికంఠ అగ్రో ట్రేడర్స్ వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఇట్టి కార్యక్రమంలో మణికంఠ ఆగ్రో ట్రేడర్స్ తోటకోటేశ్వరరావు గ్రామ నాయకులు సుంకు హుస్సేన్ రెడ్డి దేవ పంగుఅచ్చయ్య నాయుడు లక్ష్మయ్య నేరెళ్ల గురువులు మలికటివెంకటేశ్వర్లు ఇట్టి కార్యక్రమంలోగ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు

## బీటీ రణదేవ్ ఆశయాలను కొనసాగిద్దాం

**కుమ్మరి కుంట్ల నాగన్న... సిఐటియు పట్టణ కార్యదర్శి.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06 (తరంగాలు)**
సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బీటీ రణదేవ్ 35 వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. వర్ధంతి సభకు ముఖ్య అతిధిగా కుమ్మరి కుంట్ల నాగన్న పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం కార్మికులనందరిని ఒక తాటి వేదిక తేవడం కోసం ఏర్పడ్డ సిఐటియు కార్మిక సంఘా ఏర్పార్టులో ప్రధానుడు సంఘం జాతీయ అధ్యక్షుడు బి టీ రణదేవ్ మొదటగా సమాజంలో దోపిడీ వివక్షలకు వ్యతిరేకంగా బొంబాయి టెక్స్టైల్స్ కార్మికుల సమ్మె, ఇండియన్ తిరుగుబాటు సమ్మె, రైల్వే కార్మికుల పోరాటం, తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతు పోరాటాలలో ముఖ్య పాత్ర పోషించి పెట్టుబడి దారి వ్యవస్థ దోపిడీ వ్యవస్థనుండి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి పెట్టుబడుదారి సమాజానికి వ్యతిరేకంగా కార్మిక ప్రదేశాలలో కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకొని తమ హక్కులని సాధించుకోవడంలో కార్మికుల పక్షాన నిలబడిన కార్మిక నాయకుడు అని ఆయన కొనియాడారు... ఆయన స్థాపించిన సంఘ ఆశయాల కోసం కార్మికులందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ శంకర్, ఉపేందర్, శ్రీను,లక్ష్మి,ఉపేందర్, రాజు, మంతు శ్రీను, రమేషు, శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పీజీ విద్యార్థుల గోస పై గర్జించిన విద్యావేత్త

**-బహుజనవాది.....డాక్టర్. వివేక్.**
**-టి ఎస్ ఎఫ్ ఐ చేస్తున్న పోరాటానికి స్పందించిన మనసున్న మహానేత...... డాక్టర్ వివేక్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పీజీ కళాశాలకి సొంత భవనం లేక అవస్థలు పడుతున్న విద్యార్థులు. గత ప్రభుత్వాలు పీజీ కళాశాలకు స్థలం కేటాయించిన,భవనం నిర్మించాలని ఆదేశాలు జారీ చేసిన విద్యా వ్యవస్థపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో సమాధానం చెప్పాలి. 20 మంది లెక్చరర్లు ఉండాల్సిన చోట ఇద్దరితో నడిపిస్తే విద్యార్థులను మోసం చేయడమే అని మండిపడ్డారు. 2013 లో ఎస్ ఎఫ్ సి (సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు) కింద ఏర్పాటు చేసిన ఈ కళాశాలకు 5 సంవత్సరాల నిండగానే యుజిసి గైడెన్స్ ప్రకారం రెగ్యులర్ చేయాలి. రెగ్యులర్ చేయడం లేదు అంటే విద్యా వ్యవస్థ పై పూర్తిగా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లే. పీజీ కళాశాల తక్షణమే ఏర్పాటు చేయాలి - లేనియెడల ఉద్యమం చేయాల్సి వస్తుంది

# కార్మికుల హక్కుల కోసం కార్మిక సంఘాలను ప్రోత్సహించిన నాయకుడు బిఆర్ అంబేద్కర్

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 06(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సాయంత్రం భువనగిరి పట్టణ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో మహనీయుల ఉత్సవాల కమిటీ సభ్యుడు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో సభ సమావేశం ఏర్పాటు చేసి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ కార్మికుల హక్కుల కోసం కార్మికుల పని భారం తగ్గించడం కోసం కార్మికులకు సరైన వేతన విధానం కోసం కార్మికులను సమ సమాజంలో గుర్తింపు పొందే విధంగా అనేక సంస్కరణలు





తీసుకొచ్చిన మహనీయులు వారి ఆశయాల కొరకు మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కార్మికులకు రక్షకునిగా పరిగణించవచ్చు ఆయన కార్మికుల హక్కుల కోసం పోరాడే కార్మిక చట్టాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించడం జరిగింది. ముఖ్యంగా కార్మికులకు 12 గంటలు పని దినం 8 గంటలకు తగ్గించాలని కార్మికులకు వేతనంతో కూడిన సెలవులు భద్రతను కల్పించాలని రాజ్యాంగంలో ఆయన ప్రతి పాదించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఈరపాక నరసింహ, కర్తల శ్రీనివాస్, సిరిపాంగ శివలింగం, ఇటుకల దేవేందర్, బట్టు రామచంద్రయ్య, బర్రె సుదర్శన్, కొండమడుగు నరసింహ, మాటూరి బాలరాజ్, దర్గాయి గణేష్, జలిగం హరి శివ ప్రసాద్, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఔట్ సోర్సింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు**

**నర్సంపేట ఏప్రిల్ 06 తరంగాలు :**
నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 సంవత్సరాల నుండి విధులు నిర్వర్తిస్తున్న 15 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను జిల్లా ఆసుపత్రిలో విధులను నిర్వర్తించుటకు విధుల్లోకి తీసుకోవాలని బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు డిమాండ్ చేశారు ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో యువరాజు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య విధాన పరిషత్ పరిధిలో ఏఎన్ఎం, ఎల్ టి ఎల్ ఈ డి ఆర్ ఏ ఎం ఎన్ ఓ జె ఎస్ డబ్ల్యూ ఎస్ జి పి సి సి జి తదితర విభాగాల్లో అమ్మ ఏజెన్సీ క్రింద పనిచేస్తూ విధులు నిర్వర్తిస్తూ వచ్చే చాలీచాలని జీతాలతో కుటుంబాలను గడిపారని ఇప్పుడు జిల్లా ఆసుపత్రిగా అప్గ్రేడ్ అయి మెడికల్ కళాశాలగా రూపుదిద్దుకున్న తర్వాత మెడికల్ కళాశాల మరియు జిల్లా ఆసుపత్రిలో పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు సుమారు 150 కి పైగా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ పోస్టులు కూడా మంజూరయ్యాయని అట్టి పోస్టులోకి సీనియారిటీ ప్రకారం వీరిని తీసుకోకుండా మీ ఏజెన్సీ రెన్యువల్ సమయము అయిపోయిందని నెపంతో మరియు మీ ఏజెన్సీ జిల్లా ఆసుపత్రి





పరిధిలోకి రాదని విధుల నుండి తొలగించడం అన్యాయమని ఒకవైపు వైద్య విధాన పరిషత్ లో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను అప్గ్రేడ్ అయిన జిల్లా ఆస్పత్రిలో వీరిని కొనసాగించాలని జీవో నెంబర్ 45 2022 సంవత్సరంలోనే మెడికల్ కమిషనర్ ఉత్తర్వులు జారీచేసిన రాజకీయ ఒత్తిడితో ఆ జీవను పట్టించుకోవడం లేదని ఫలితంగా ఇప్పుడు కార్మిక కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని కొత్తగా మంజూరైన 150 పోస్టులలో ఏజెన్సీ వారు పారదర్శకంగా నియమాలు చేపట్టకుండా తమకు అనుకూలంగా ఉన్న వారిని రాజకీయ ఒత్తిడితో అవినీతికి పాల్పడుతున్న ఆరోపణలు ఉన్నాయని గత సిహెచ్సిలో పనిచేసిన 15 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కొనసాగిస్తే వారికి వచ్చే ముడుపులు రావనే దురుద్దేశంతో వీరిని తొలగించడం అన్యాయం అన్నారు జిల్లా కలెక్టర్ డీఎంఈ లో స్పందించి చొరవచూపి వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని వారికి న్యాయం జరిగేంత వరకు బిఆర్టియు జిల్లా కమిటీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం...





**- అభిజిత్ లగ్నంలో సీతారాముడికి లగ్గం**
**- కల్యాణ ఘట్టాలను తిలకించి పులకించిన భక్తజనం**
**-జీళ్ళచెరువులో ఘనంగా శ్రీవారి కల్యాణం..**
**-భారీగా తరలివచ్చిన భక్తజనం..**
**-పట్టు వస్త్రాలు సమర్పించిన భక్తులు**

**పాలేరు ఆర్సీ 06ఎప్రిల్, (తరంగాలు).**
సీతారాముడి కల్యాణం వైభోపేతంగా జరిగింది.. వేలాది మంది భక్తుల కనులారా తిలకిస్తుండగా జగదభి రాముడి కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది.. అభిజిత్ లగ్నం, ముల్లోకాల సుముహూర్తంన సీతారాముడి పరిణయం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో స్వయంభు వెలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలోని కల్యాణ మండపం వద్ద సీతారాములోరి కల్యాణంను అర్చకులు ఘనంగా జరిపించారు. దేవాలయ చైర్మన్ ముద్రబోయిన నాగలక్ష్మి-సత్యనారాయణ, పాలకమండలి,దేవదాయశాఖ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలోను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక చూసేందుకు మండలంలో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చారు. దీంతో జీళ్ళచెరువు గ్రామంలోని రాములోరి కల్యాణ మండపం భక్తజన సందోహంతో నిండిపోయింది. అంగరంగ వైభవంగా సాగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించిన భక్తులు పులకించి పోయారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం సివిల్ జడ్జి కుటుంబ సమేతంగా హాజరైయ్యారు. కూసుమంచిలోని రామాలయం ఆలయంలో ఆదివారం భక్తుల జయ జయ ద్వానాలు, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కళ్యాణం కనుల పండువగా జరిగింది. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆ తర్వాత ఆరాధ్య దైవమైన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని కనులారా చూసేందుకు కూసుమంచి రామాలయానికి చేరుకున్నారు. ఉదయం 10 గంటలకు ప్రధాన ఆలయం నుంచి సీతారాములతో పాటు లక్ష్మణుడు



పల్లకిలో కళ్యాణ మండపానికి బయలుదేరగా భక్తుల కోలాటాలు భజనలు మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ మండపానికి చేర్చారు. మండలంలోని పలు గ్రామాలలో అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం జరిగింది..

ఎడిటర్: గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# సిఐటియు ఆధ్వర్యంలో
# కామ్రేడ్ బీటీ రణదీవే 35వ వర్ధంతి.

**కేసముద్రం,ఏప్రిల్ 06, (తరంగాలు)**
ఆదివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కామ్రేడ్ బిటి రణదీవే వర్ధంతి వేడుకలను సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ముల్క మురళి ఆధ్వర్యంలో బీటీ రణదీవే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, మాట్లాడుతూ బాలచంద్ర త్రయంబక రణదీవే. (బి టి ఆర్) 1904 డిసెంబర్ 19న ముంబై దాదర్లోని దుర్వాడి ప్రాంతం లో ఒక మధ్యతరగతి కుటుంబంలో ఆయన జన్మించినారు. ఆయన చిన్నతనం నుండి చదువులో చురుకుగా ఉంటూ అన్ని క్లాసులలో మొదటి ర్యాంకు సాధించేవాడు .బి టి ఆర్ డిగ్రీ కోర్సులో చేరిందుకు గాను 1925 లో బాంబే స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో చేరారు 1920 నాటికి ఎంఏ పరీక్షలో ప్రథమ స్థాయిలో పాస్ కావటమే కాక బాంబే విశ్వవిద్యాలయం నుండి గోల్డ్ మెడల్ కూడా అందుకున్నారు. పరిశోధనలను కొనసాగించటం మూడేళ్లపాటు ఉపకార వేతనాన్ని అందుకున్నారు. కానీ అప్పుడు దేశంలో ఉన్న పరిస్థితుల వల్ల తన ఉద్యోగ భవిష్యత్ కన్నా క్రియశీల రాజకీయాల్లో పాలు పంచుకోవడం ముఖ్యమని భావించి స్కాలర్షిప్ ను తిరిగి ఇచ్చేశారు తను మార్క్సు సిద్ధాంతం పట్ల



ఆకర్షితుడై 1928లో కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడిగా చేరారు. అదే సంవత్సరంలో టెక్స్టైల్ కార్మికుల నాయకులతో పరిచయాలు ఏర్పడి వారితోపాటు పని చేయడం ప్రారంభించారు. ఇలా అనేక కార్మిక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఆనాటి పెట్టుబడిదారులు బి టి ఆర్ ను అనేకసార్లు జైల్లో వేయించినారు. తిరిగి విడుదలైన తరువాత ట్రేడ్ యూనియన్ లో ముఖ్య పాత్ర పోషించి కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాట నిర్వహించిన మహనీయుడు సీఐటీయూ వ్యవస్థాపకులు కామ్రేడ్ బి టి రణదీవె అని కొనియాడారు. ఆయన 1990 ఏప్రిల్ 6న మరణించినారు. బి టి ఆర్ ఆశయాల సాధన కోసం కార్మికులంతా ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్, బిల్డింగ్ రంగం మండల కార్యదర్శి గుంజపడుగు శ్రీను, గ్రామపంచాయతీ కార్మికులు సుంచు శ్రావణ్, లింగాడపు యాకయ్య,ఆటో నాయకులు బోడ ముని, లక్ష్మణ్, వెంకన్న, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరామనవమి వేడుకలు









-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట ఏప్రిల్ 06 తరంగాలు :**
నర్సంపేట నియోజకవర్గం లోని ఆయా మండలాలు గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఖానాపురం మండలం రంగాపురం గ్రామంలో జరిగిన శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని అందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారాముల దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని కోరారు. వేడుకలలో పెద్ది వెంట ఓడిసి ఎమ్మెస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మాజీ ప్రజాప్రతినిధులు క్లస్టర్ బాధ్యులు గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి వివిధ పార్టీల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నల్లబెల్లి మండలం శనివారం గ్రామంలోని శివాంజనేయ ఆలయంలో కోదండ రాముని కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకు అర్చన సీతారాముల బంధం అజరామరమైనది. నర్సంపేట డివిజన్లోని మీ మండల కేంద్రాలు గ్రామాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు.

# ఉప్పుగల్ గౌడ సంఘం శ్రీ రేణుక ఎల్లమ్మ గుడిలో చోరీ

**జఫర్గడ్ ప్రతినిధి,ఏప్రిల్6, (తరంగాలు):**
మండలం లోని ఉప్పుగల్ గ్రామం లో ఇఃశనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు హుండీ పగలకొట్టి అందులో ఉన్న నగదును చోరీ చేసినారు.వెంటనే దొంగలను పట్టుకోవాలని జఫర్గడ్ పోలీస్ స్టేషన్ లో గౌడ సంఘం అధ్యక్షులు కోరుకొప్పుల రాజు గౌడ్ ఉప అద్యక్షులు పులి ధనుంజయ గౌడ్ డైరెక్టర్లు బొల్లిపెల్లి రాజు గౌడ్ వడ్లకొండ మధు గౌడ్ పిటిషన్ ఇవ్వడం జరిగింది.





# శ్రీ సీతరాముల కల్యాణ వేడుకలు.

ప్రత్యేక పూజలు చేసిన.ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్-ప్రమీల దంపతులు.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06 (తరంగాలు)**
ఆదివారం నాడు మరిపెడ బంగ్లా పట్టణంలోని శ్రీ సీతారాముల స్వామి ఆలయంలో "శ్రీరామనవమి" పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది.కార్యక్రమంలో మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే రామసహాయం సురేందర్ రెడ్డి తో కలిసి కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్-ప్రమీల దంపతులు..ఎమ్మెల్యే దంపతులు ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కల్యాణాన్ని వీక్షించి భక్తులందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసారు.ఆ కల్యాణ రాముడి ఆశీస్సులతో డోర్నకల్ నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నూకల అభినవ్ రెడ్డి,మరిపెడ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్,పెద్దలు,ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ మరణం
# పార్టీకి తీరని లోటు

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సన్మంతరావు...

జోహార్ కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్....




**పాలేరు ఆర్సీ 06 ఎప్రిల్ (తరంగాలు) కూసుమంచి**
సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ అకాల మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మంతరావు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో పాల్గొన్నా ఆయన మాట్లాడుతూ...సిపిఎం పార్టీ 24 జాతీయ మహాసభల్లో ప్రతినిధిగా హాజరైన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. ముఖ్యంగా ఖమ్మం టౌన్ లో ప్రజలతో మమేకమైన పని చేసిన వ్యక్తిగా నిత్యం ప్రజలను అంటపెట్టుకొని పనిచేసిన వ్యక్తిగా శ్రీకాంత్ ఉన్నారు. అలాంటి కామ్రేడ్ అకాలగా మరణించడం పార్టీకి తీవ్ర నష్టాన్ని కలుగజేసింది . శ్రీకాంత్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఎర్ర శ్రీకాంత్ కి జోహార్లు అర్పిస్తూ సంతాపం ప్రకటించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బిక్కసాని. గంగాధర్ రావు, తాళ్ళూరి. వెంకటేశ్వరరావు, మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు, నెల్లూరి. వెంగళ్ళరావు, యస్ వేణు, పాల్గొన్నారు...

# చలివేంద్రం ప్రారంభోత్సవం



**నర్సింహులపేట, ఏప్రిల్ 06 (తరంగాలు):**
మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో జన వికాస ఆధ్వర్యంలో చౌడారపు నాగలక్ష్మి శ్రీనివాస్,సౌజన్య సంతోష్ సహకారంతో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవి మండుటెండల్లో దాహార్తిని తీర్చడానికి జల దానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లం మంగమ్మ, గడ్డం మంగమ్మ, గౌని లక్ష్మి, చెన్నూరిమంజుల, సౌజన్య బాలవికాస సెంటర్ మేనేజర్ కందునూరి సుకన్య, గుగ్గిళ్ళ స్వర్ణలత, గుగ్గిళ్ళ స్వరూప,రాణి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న...





## కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

**వరంగల్ ప్రతినిధి, 6ఏప్రిల్, తరంగాలు:** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహెూత్సవంలో కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొని కళ్యాణన్ని తొలగించి ప్రత్యేక పూజలు చేశారు.ఆదివారం వరంగల్ పట్టణ కేంద్రం లేబర్ కాలనీ, చెన్నారెడ్డి కాలనీ లోని శ్రీ నాగ విశ్వేశ్వర దేవాలయం తోపాటు శివనగర్ రైల్వే స్టేషన్ పరిధిలోని శ్రీ సిటీ బుద్ధి సమేత వినాయక దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహెూత్సవ వేడుకలను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం తిలకించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మరియు భోగేశ్వర శర్మ అయ్యగారు మరియు పూజారులు ఈగ మల్లేశం కు శాలువా కప్పి సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కే సారయ్య ,బేతి అశోక్ బాబు, మామిడాల రమేష్ బాబు, ఎం.సతీష్, పోతన వెంకటేశ్వర్లు, సిలువేరు కుమార స్వామి, డి.శ్రీనివాస్ రెడ్డి, కరిమిల్ల సంపత్ రావు, అన్నమనేని దేవేందర్ రావు, బేతి రాజు, .రవి, బాస్కుల రవీందర్, జి.రాజేష్, రంజిత్, వేణు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



-కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం





**వర్ధన్నపేట ప్రతినిధి, 6ఏప్రిల్, తరంగాలు:** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు.అనంతరం నిర్వాహకులు ఈగ మల్లేశం ను శాలువాతోసన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని దేవుణ్ణి ప్రార్థించిన్నట్లు కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం తెలిపారు.ఈ కార్యక్రమంలో సిలువేరు కుమారస్వామి,సమ్మెట శ్రీనివాస్, తుమ్మల యాకయ్య, అనిమిరెడ్డి నారాయణ రెడ్డి, పెద్దూరి సంజీవరావు, కరిమిళ్ళ సంపత్ రావు, డి. శ్రీనివాస్ రెడ్డి, అన్నమనేని దేవేందర్ రావు,పెద్దూరి రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## మార్కెట్‌లో మరో నయా ఫోన్ లాంచ్ చేసిన పోకో.. రెండు రోజుల్లో సేల్ స్టార్ట్..!

భారతదేశంలో బడ్జెట్ స్మార్ట్ ఫోన్స్‌కు ఉన్న ప్రజాదరణను దృష్టిలో పెట్టుకుని పోకో కంపెనీ సీ71ను ఇటీవల మార్కెట్‌లోకి లాంచ్ చేసింది. ఈ ఫోన్ ఎంట్రీ లెవెల్ స్మార్ట్ ఫోన్ అనిన నిపుణులు చెబుతున్నారు. కేవలం రూ.6499కే అందించే ఈ స్మార్ట్ ఫోన్‌లో 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్ డిస్‌ప్లే ఆకట్టుకుంటుంది. చాలా సంవత్సరాలుగా అధిక రిఫ్రెష్ రేట్ డిస్‌ప్లేలు ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌లకు మాత్రమే ప్రత్యేకంగా అందిస్తున్నారు. అయితే ఇటీవల మిడ్-రేంజ్ స్మార్ట్ ఫోన్స్‌లో కూడా అందించే ఈ డిస్‌ప్లే ఎంట్రీ లెవెల్ స్మార్ట్ ఫోన్‌కు అందించడం ఇదే ప్రథమం. 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్ కారణంగా యాప్స్ స్క్రోల్ చేస్తున్నప్పుడు, గేమ్‌లు ఆడుతున్నప్పుడు లేదా ఫోన్‌ను నావిగేట్ చేస్తున్నప్పుడు చాలా సున్నితమైన అనుభవాన్ని పొందవచ్చు. అలాగే 6.88 అంగుళాల హెచ్‌డీ ప్లస్ స్క్రీన్, 240 హెచ్‌జెడ్ టచ్ శాంప్లింగ్ రేట్, 600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో ఈ ఫోన్ తన ప్రత్యేకతను చాటుకుంటుందని పోకో కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. పోకో సీ71 ఫోన్ ఆండ్రాయిడ్ 15 అవుట్-ఆఫ్-ది-బాక్స్‌తో వస్తుంది. అలాగే రెండు సంవత్సరాల ఓఎస్ అప్‌డేట్‌లు, నాలుగు సంవత్సరాల భద్రతా ప్యాచ్‌లు అందిస్తామని




కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వెట్ టచ్ టెక్నాలజీతో లాంచ్ చేయడంతో వినియోగదారులు తడి చేతులతో కూడా ఫోన్‌ను ఆపరేట్ చేయవచ్చు. అలాగే ఈ ఫోన్ దుమ్ము, స్ప్లాష్ నిరోధకత కోసం ఐపీ52 రేటింగ్‌తో కూడా వస్తుంది. ఈ ఫోన్ యూనీసాక్ టీ7250 చిప్‌సెట్ ద్వారా శక్తిని పొందుతుంది. ఈ ఫోన్ 6 జీబీ ం128 జీబీ వేరియంట్‌లో లభించనుంది. అలాగే 12 జీబీ వరకు వర్చువల్ ర్యామ్ సదుపాయంతో పాటు మైక్రో ఎస్‌డీ ద్వారా 2 టీబీ వరకు విస్తరించవచ్చు. పోకో సీ-71 కెమెరాల విషయానికొస్తే 32 మెగాపిక్సెల్ డ్యూయల్-రియర్ కెమెరా, 8 మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. అలాగే 5,200 ఎంఏహెచ్ బ్యాటరీ కారణంగా ఒక రోజంతా ఈ ఫోన్‌ను సులభంగా వాడుకోవచ్చు. అయితే 15 వాట్స్ ఛార్జింగ్ ఈ ఫోన్ ప్రత్యేకతగా ఉంటుంది. కనెక్టివిటీ వారీగాఈ ఫోన్ 4జీ డ్యూయల్-బ్యాండ్ వై-ఫై, బ్లూటూత్ 5.2, 3.5 ఎంఎం హెడ్‌ఫోన్ జాక్, యూఎస్‌బీ-సీ పోర్ట్‌తో వస్తుంది. పోకో సీ 71 ఏప్రిల్ 8 నుంచి ఫ్లిప్‌కార్ట్ ద్వారా అమ్మకానికి అందుబాటులో ఉంటుంది. 4 జీబీ ం 64 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.6,499, 6 జీబీ ం 128 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.7,499గా ఉంది. అయితే ఎయిర్‌టెల్ వినియోగదారులు ఏప్రిల్ 10 నుండి రూ.5,999 ప్రారంభ ధరకు ఈ పరికరాన్ని కొనుగోలు చేయవచ్చు. పోకో సీ 71 ఫోన్ నలుపు, నీలం, గోల్డ్ కలర్స్‌లో కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది.

## హోండా సరికొత్త బైకులు




**న్యూఢిల్లీ,**

ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా.. దేశీయ మార్కెట్లోకి నయా బైకులను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతేడాదికిగాను సీబీ350, సీబీ350 హెచ్‌నెస్, సీబీ350ఆర్‌ఎస్ మోటర్‌సైకిళ్లను పరిచయంచేసింది. మూడురకాల్లో లభించనున్న ఈ బైకు ప్రారంభ ధర రూ.2.10 లక్షలుగా నిర్ణయించింది. వీటిలో సీబీ350ఆర్‌ఎస్ మాడల్ రూ.2.10 లక్షలు కాగా, డీఎల్‌ఎక్స్‌ప్రో రూ.2.15 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ మూడు మోటర్‌సైకిళ్లు నూతన ఉద్గార మార్గదర్శకాలకు లోబడి తయారు చేసింది. 348.36 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ బైకు ఎయిర్ కూల్డ్, సింగిల్ సిలిండర్‌తో రూపొందించింది. ప్రస్తుతం మార్కెట్లో స్పోర్ట్స్ బైలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ నయా బైకులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు.

**బ్యాటరీ ఎలక్ట్రిక్‌తో ఈవీ91 జట్టు**

నూఢిల్లీ, ఏప్రిల్ 5: ఎలక్ట్రిక్ వాహనాల అగ్రిగేటర్ ఈవీ91 టెక్నాలజీస్..ఈవీకి సంబంధించిన సమస్యలు పరిష్కరించడానికి 'బ్యాటరీ ఎలక్ట్రిక్'తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఈ ఒప్పందంలో భాగంగా దేశీయంగా ఈవీల వినిమయాన్ని పెంపొందించడానికి కృషి చేయడంతోపాటు కొనుగోలుదారులకు ఆర్థిక సేవలు, రెంటల్స్, దీర్ఘకాలిక సబ్‌స్క్రిప్షన్ అందించనున్నాయి. భాగస్వాములకు, కార్పొరేట్ క్లయింట్లకు, బీ2బీలకు 10 వేల ఎలక్ట్రిక్ వాహనాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. వీటిలో ఇప్పటి వరకు వెయ్యికి పైగా ఆర్డర్లు వచ్చాయి.

## ఈవీ మార్కెట్‌లో కొత్త కంపెనీ దూకుడు..

**ఆ వాహనాలకు యమా క్రేజ్..!**

అల్ట్రావైలెట్ కంపెనీ ద్విచక్ర వాహనాలు మంచి టెక్నాలజీతో, పనితీరుతో ఆకట్టుకుంటున్నాయి. ఖాతాదారులకు సేవలు అందించే క్రమంలో ఈ కంపెనీ భువనేశ్వరలో ఈ ఏడాది తన అత్యాధునికి అనుభవ కేంద్రాన్ని ప్రారంభించనుంది. దీనివల్ల భువనేశ్వర్ తో పాటు ఒడిశా పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరుగుతుంది. కంపెనీ సీఈవో, సహ వ్యవస్థాపకుడు నారాయణ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాబోయే నెలల్లో భువనేశ్వర్‌కు తమ వినూత్న ఉత్పత్తులు అందజేస్తామన్నారు. దేశమంతటా సాగనున్న తమ ప్రయాణంలో ఇది గణనీయమైన ముందడుగు అన్నారు. ఈ కంపెనీ విడుదల చేసిన ఎఫ్ 77 మాక్2, ఎఫ్ 77 సూపర్ స్ట్రీట్ ఎలక్ట్రిక్ బైక్ లు ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా యువతకు నచ్చేలా చాలా అద్భుతంగా వీటిని రూపొందించారు. ఇవి



కేవలం 2.8 సెకన్లలో సున్నా నుంచి 60 కిలోమీటర్ల వేగం అందుకుంటాయి.. గరిష్ఠంగా 323 కిలోమీటర్ల రేంజ్ అందిస్తాయి. గంటకు155 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తాయి. వీటి ధర సుమారు 3 లక్షలు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. అల్ట్రావైలెట్.కామ్ వెబ్ సైట్ లో ప్రీ బుక్కింగ్ చేసుకోవచ్చు. అల్ట్రావైలెట్ కంపెనీ నుంచి ఎలక్ట్రిక్ స్కూటర్ టెస్సెరాక్ట్, ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ షాక్ వేర్ విడుదలయ్యాయి.

## అర్ధ శతకంతో కదంతొక్కిన గిల్.. సన్‌రైజర్స్‌కు వరుసగా నాలుగో ఓటమి

ఐపీఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆట మారలేదు. బ్యాటింగ్, బౌలింగ్ వైఫల్యంతో వరుసగా నాలుగో ఓటమి మూటగట్టుకుంది. అచ్చొచ్చిన ఉప్పల్ స్టేడియంలో చెలరేగాల్సింది పోయి ప్రత్యర్థికి దాసోహం అయింది కమిన్స్ సేన. సిరాజ్(4-17) విజృంభణతో టాపార్డర్ కుప్పకూలగా.. నితీశ్ కుమార్ రెడ్డి (31), కెప్టెన్ కమిన్స్(27 నాటౌట్)లు పోరాడి గౌరవ ప్రదమైన స్కోర్ అందించారు. 153 పరుగుల ఛేదనలో 16కే 2 వికెట్లు పడినా శుభ్‌మన్ గిల్(61 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. ఆల్‌రౌండరష్ వాషింగ్టన్ సుందర్(49) మెరుపు బ్యాటింగ్‌తో జట్టు విజయానికి బాటలు వేశాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్ షెర్ఫానే రూథర్‌ఫర్డ్(35 నాటౌట్) లాంఛనం ముగించగా 7 వికెట్ల తేడాతో గెలిచిన గుజరాత్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది.ఐపీఎల్ 18వ సీజన్‌లో రికార్డు బ్రేకర్ సన్‌రైజర్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. సొంత మైదానంలోనైనా గెలుస్తుందనుకున్న కమిన్స్ సేన.. పేలవ ప్రదర్శనతో గుజరాత్ దూకుడు ముందు తలవంచింది. 153 పరుగుల ఛేదనలో గుజరాత్ ఆదిలో తడబడినా.. నింపాదిగా ఆడుతూ విజయం




సొంతం చేసుకుంది. స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకునే క్రమంలో సన్‌రైజర్స్ బౌలర్లు పవర్ ప్లేలో అదరగొట్టారు. ఓపెనర్ సాయి సుదర్శన్(5)ను ఔట్ చేసిన షమీ తొలి వికెట్ అందించాడు. ఆ కాసేపటికే జోస్ బట్లర్(0) ను కమిన్స్ డకౌట్‌గా వెనక్కి పంపాడు. అయితే.. 16 పరుగులకే 2 వికెట్లు పడిన వేళ.. వాషింగ్టన్ సుందర్(23) ధాటిగా ఆడాడు. సిమర్‌జిత్ సింగ్ వేసిన 6వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు బాదిన అతడు.. నాలుగో, ఆరో బంతిని ఫైన్ లెగ్‌లో సిక్సర్‌గా మలిచాడు. దాంతో, గుజరాత్ 6 ఓవర్లకు 48 రన్స్ కొట్టింది.క్రీజులో పాతుకుపోయిన శుభ్‌మన్ గిల్(61 నాటౌట్), సుందర్ తాపీగా ఆడుతూ కీలక పరుగులు జోడించారు. ఓవర్‌కు ఒక బౌండరీ .. సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్కోర్ బోర్డును నడిపించారు. దాంతో, 13వ ఓవర్లో 100కు చేరువైంది గుజరాత్. అర్ధ సెంచరీకి చేరువైన సుందర్.. షమీ బౌలింగ్‌లో కొట్టిన బంతిని అనికేత్ వర్మ డైవింగ్ క్యాచ్ అందుకోవడంతో అతడు పెవిలియన్ చేరాడు. దాంతో, మూడో వికెట్‌కు 90 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(35 నాటౌట్) విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. అభిషేక్ శర్మ వేసిన 15వ ఓవర్లో ఆఫ్ సైడ్, లెగ్‌సైడ్.. హ్యాట్రిక్ ఫోర్లు బాదాడు. మరొక ఫోర్‌తో 18 పరుగులు పిండుకున్నాడీ హిట్టర్. అనంతరం జీషన్ బౌలింగ్‌లో గిల్.. రెండు ఫోర్లతో లక్ష్యాన్ని మరింత కరిగించాడు. కమిన్స్ వేసిన 17వ ఓవర్లో సిక్సర్, 4 కొట్టిన రూథర్‌ఫోర్డ్ జట్టుకు 7 వికెట్ల విజయాన్ని అందించాడు.

# స్పోర్ట్స్

## బుమ్రా రాకతో జోష్‌లో ముంబై ఇండియన్స్




ఐపీఎల్ 18వ సీజన్‌లో ఓటములతో సతమతం అవుతున్న ముంబై ఇండియన్స్ అభిమానులకు తీపి కబురు. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆదివారం జట్టుతో కలిశాడు. ఈ విషయాన్ని ముంబై ఫ్రాంచైజీ వెల్లడించింది. 'సింహం వచ్చేసింది. రాజుగా మళ్లీ తన సామ్రాజ్యాన్ని పాలించేందుకు సిద్ధంగా ఉంది' అనే క్యాప్షన్‌తో పోస్ట్ పెట్టింది. దాంతో, ఐదుసార్లు ఛాంపియన్ ముంబై మళ్లీ జోరు కొనసాగించడం పక్కా అని ఫ్యాన్స్ మురిసిపోతున్నారు.వెన్నునొప్పి కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైన బుమ్రా ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు అందుబాటులో లేడు. దాంతో, ఈ పేస్ గన్ రాక కోసం యాజమాన్యం, అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూశారు. ఈ క్రమంలోనే కెప్టెన్ హార్దిక్ పాండ్యా, కోచ్ మహేల జయవర్ధనేలు బుమ్రా కమ్ బ్యాక్ గురించి హింట్ ఇచ్చారు.గాయం నుంచి కోలుకున్నాడని త్వరలోనే జట్టుతో కలుస్తాడని మీడియాతో చెప్పారు. అనుకున్నట్టే నేషనల్ క్రికెట్ అకాడమీ అతడికి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వడంతో ముంబై స్క్వాడ్‌తో కలిశాడు. ఏప్రిల్ 7న వాంఖడేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో ఈ యార్కర్ కింగ్ బరిలోకి దిగే అవకాశముంది.

**సీనియర్లు ఉన్నప్పటికీ..**

ఆనవాయితీ ప్రకారం వరుసగా 13వ సీజన్‌ను ముంబై ఇండియన్స్ ఓటమితో ఆరంభించింది. తొలి పోరులో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో చిత్తుగా ఓడింది. ఆ తర్వాత విజయంతో ఖాతా తెరిచినా.. మళ్లీ పరాజయం మూటగట్టుకుంది. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్ వంటి సీనియర్లు ఉన్నప్పటికీ.. అనుభవజ్ఞుడైన బుమ్రా లేకపోవడంతో ముంబై బౌలింగ్ పదను తగ్గింది. పవర్ ప్లేలోనే వికెట్లు తీసి శుభారంభం ఇచ్చే ఈ యార్కర్ కింగ్ రాకతో ముంబై టీమ్ మరింత పటిష్టంగా మారనుంది.

## రిటైర్మెంట్ వార్తలపై స్పందించిన ధోనీ..

**ఇంతకీ లెజెండరీ ప్లేయర్ ఏమన్నాడంటే..?**

మహేంద్ర సింగ్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి ఆరేళ్లవుతోంది. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మాత్రమే పాల్గొంటూ వస్తున్నాడు. ప్రతీ సీజన్‌కు ముందు ధోనీ రిటైర్మెంట్‌పై భారీగానే చర్చలు సాగుతూ వస్తున్నాయి. ఇటీవల సైతం పెద్ద ఎత్తున రిటైర్మెంట్ ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. శనివారం ఢిల్లీతో జరిగిన మ్యాచ్ సమయంలోనూ రిటైర్మెంట్ వార్తలు వచ్చాయి. ఇందుకు ప్రధాన కారణం మ్యాచ్‌కు ధోనీ తల్లిదండ్రులతో పాటు కుటుంబం హాజరయ్యారు. దాంతో ధోనీ రిటైర్మెంట్




ప్రకటించబోతున్నాడనే అందరూ అనుకున్నారు. తన రిటైర్మెంట్‌పై వస్తున్న వార్తలపై ధోనీ మౌనం వీడాడు. ఎట్టకేలకు వార్తలపై క్లారిటీ ఇచ్చాడు. ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ధోనీ మాట్లాడుతూ.. 'నేను ఇంకా ఐపీఎల్ ఆడున్నాను. ప్రస్తుతం నా వయసు 43 సంవత్సరాలు. వచ్చే సీజన్ వరకు జులై నాటికి 44 ఏళ్లు వస్తాయి. మరో సీజన్ ఆడాలా? వద్దా? అనేది నిర్ణయించుకునేందుకు మరో పది నెలల సమయం ఉంది. తాను ఆడాలా? వద్దా ? అనేది నిర్ణయం తీసుకోను. ఆడగలనా? లేదా? అన్న నిర్ణయం శరీరం తీసుకుంటుంది' అని ధోనీ పేర్కొన్నాడు.ఢిల్లీతో జరిగిన మ్యాచ్ అనంతరం కోచ్ స్టీఫెన్ ఫ్లేమింగ్‌కు సైతం ఇదే ప్రశ్న ఎదురైంది. ధోనీతో రిటైర్మెంట్ గురించి చర్చించలేదని తెలిపాడు. అది తన పని కాదని.. నాకేమీ తెలియదని వ్యాఖ్యానించాడు. ధోనీతో కలిసి పని చేయడాన్ని ఆనందిస్తున్నానని.. ఇప్పటికీ బలంగా ముందుకు సాగుతున్నాడన్నాడంటూ స్పందించాడు.




# శ్రీరామనవమి శుభాకాంక్షలతో..

## స్టన్నింగ్‌గా రామం ఫస్ట్ లుక్

గోపీచంద్‌తో చిత్రాలయం స్టూడియోస్‌పై వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వేణు దోనెపూడి విశ్వం సినిమాను తెరకెక్కించారని తెలిసిందే. తాజాగా ఈ బ్యానర్ నుంచి అదిరిపోయే అప్‌డేట్ అందించారు మేకర్స్. వేణు దోనెపూడి టీం నిర్మిస్తోన్న కొత్త చిత్రం రామం ట్యాగ్‌లైన్‌తో వస్తోంది. శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ పాన్ ఇండియా ప్రాజెక్ట్ రామం ఫస్ట్ లుక్ విడుదల చేశారు.జైశ్రీరామ్ నినాదంతో ఉన్న జెండాను పట్టుకొని గుర్రపుస్వామి చేస్తూ ఉన్న లుక్ స్టన్నింగ్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. యోధుల గాథను ఆవిష్కరించే నేపథ్యంలో సినిమా ఉండబోతుందని ఫస్ట్ లుక్ ద్వారా తెలియజేశారు మేకర్స్. సమస్త మానవాళికి తారక మంత్రం శ్రీరామనామం. ధర్మ సంస్థాపనకు శ్రీరామచంద్రుడు చూపిన బాటే కాదు.. అధర్మాన్ని నిర్మూలించేందుకు ఆయన కోదండం చేపట్టి చూపిన వీరత్వం గురించి.. అలాంటి గొప్ప సమగ్ర మూర్తిమత్వాన్ని ఆధారంగా అలనాటి రామరాజ్యాన్ని నేటి కాలానికి కనెక్ట్ చేస్తూ ఇప్పటివరకు రానట్వంటి వైవిధ్యమైన కథతో ఈ సినిమా మీ ముందుకు రానుందని చెప్పుకొచ్చారు వేణు దోనెపూడి. ఈ సినిమాలో టాలీవుడ్‌కు చెందిన ఓ రైజింగ్ స్టార్ హీరోగా కనిపించబోతున్నాడని.. దేశవ్యాప్తంగా పాపులారిటీ ఉన్న యాక్టర్లు, సాంకేతిక నిపుణులు ఈ సినిమాలో భాగం కానున్నారని తెలిపారు. ఇంతకీ ఆ యంగ్ రైజింగ్ స్టార్ ఎవరనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# శ్రీలీలతో అభిమానుల అనుచిత ప్రవర్తన..



ఈ మధ్యన తెలుగులో వరుసగా అపజయాలు ఎదుర్కొంటోంది స్టార్ హీరోయిన్ శ్రీలీల. అందుకే గతేడాది గుంటూరు కారం సినిమా తర్వాత భారీ గ్యాప్ తీసుకుంది. పుష్ప 2లో కిస్సిక్ అంటూ స్పెషల్ సాంగ్ మాత్రమే చేసింది. ఇక ఇటీవల శ్రీలీల నటించిన మరో సినిమా రాబిన్ హుడ్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. వెంకీ కుడుముల తెరకెక్కించిన ఈ మూవీలో యూత్ స్టార్ నితిన్ హీరోగా నటించాడు. ఉగాది కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ ఆడియెన్స్ ను నిరాశపర్చింది. దీంతో శ్రీలీల ఖాతాలో మరో ఫ్లాఫ్ మూవీ పడింది. అయితే ఈ బ్యూటీ క్రేజ్ మాత్రం అసలు తగ్గడం లేదు. ఇప్పటికీ ఈ ముద్దుగుమ్మ చేతిలో పలు టాలీవుడ్ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటితో పాటు ఇప్పుడు బాలీవుడ్ లోనూ ఎంట్రీ ఇస్తోంది యంగ్ సెన్సేషన్. హ్యాండ్సమ్ అండ్ రొమాంటిక్ హీరో కార్తీక్ ఆర్యన్ తో కలిసి ఓ లవ్ స్టోరీ లో నటిస్తోంది. అనురాగ్ బసు తెరకెక్కిస్తోన్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కాగా ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా నిర్వహించిన ఓ కార్యక్రమానికి హీరో కార్తీక ఆర్యన్, శ్రీలీల హాజరయ్యారు. అయితే స్టేజ్ దగ్గరకు వెళుతున్న సమయంలో కొందరు ఆకతాయిలు శ్రీలీలను పట్టి లాగేశారు. అయితే సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే స్పందించి నటిని స్టేజ్ దగ్గరకు తీసుకొచ్చారు. అందరూ చూస్తుండగానే అభిమానులు ఇలా చేయడంతో శ్రీలీల షాక్ లో మునిగిపోయింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఈ వీడియో చూసిన శ్రీలీల అభిమానులు బాగా ఫీలవుతున్నారు. మరీ ఇలా ప్రవర్తిస్తున్నారేంట్రా అని ఆకతాయిలపై మండిపడుతున్నారు. ఇదిలా ఉంటే కార్తీక్ ఆర్యన్ తో శ్రీలీల డేటింగ్ చేస్తోందంటూ కొన్నిరోజుల నుంచి రూమర్స్ వస్తున్నాయి. అందుకు తగ్గట్టుగానే తన కోడలు డాక్టరయితే బాగుంటుందని కార్తీక్ ఆర్యన్ తల్లి ఓ సందర్భంలో చెప్పడం ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది. అయితే ఇవన్నీ సినిమాపై బజ్ క్రియేట్ చేసేందుకేనని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



# అది సరైన పద్ధతి కాదు

ఇటీవల ఓ తమిళ సినిమా ఒప్పుకున్నా. ఆడిషన్‌కి రమ్మంటే వెళ్లా. తీరా ఆడిషన్ అయ్యాక.. ఆ పాత్రకు నా వయసు సరిపోదని, మరీ చిన్నదానిలా ఉన్నానని, నన్ను తిరస్కరించి, నాకంటే పెద్ద వయసుగల నటిని తీసుకున్నారు. సినిమా ఒప్పుకున్న తర్వాత.. పాత్రకు సరిపోలేదని తప్పించే బదులు.. ముందే ఆడిషన్ చేస్తే బావుండేది కదా?..' అంటూ ప్రశ్నించింది టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ పై విధంగా స్పందించారు. ఇంకా చెబుతూ 'నేను ఎంత పెద్ద స్టార్‌ని అయినా కానివ్వండి. ఆడిషన్‌కి పిలిస్తే వెళతా. అసలు నన్నడిగితే.. పాత్రధారుల్ని ఎంచుకునేముందు ఆడిషన్ చేయడం కరెక్ట్. పాత్రల్లో దమ్ము ఉన్నప్పుడు సదరు ఆర్టిస్ట్‌కి చేయగల సత్తా ఉందా.. లేదా అనేది తెలుసుకునేందుకు ఆడిషన్ అవసరం. అయితే అది అడ్వాన్స్ ఇవ్వకముందే జరగాలి. ఇచ్చాక ఆడిషన్ చేసి తీసేయడం సరైన పద్ధతి కాదు. కథ కూడా చెప్పకుండా, ఫలానా హీరో సినిమా అనేసి, అడ్వాన్స్ ఇచ్చేసి కొందరు వెళ్తుంటారు. అప్పుడే అర్థమైపోతుంది.. ఆ పాత్రలో చేయడానికి ఏమీ ఉండదని. ఆడిషన్‌కి పిలిస్తే.. అది కచ్చితంగా మంచి పాత్రే అయ్యుంటుంది. అందుకే ఎవరు ఆడిషన్‌కి రమ్మన్నా వెళ్లిపోతుంటా. కానీ వాళ్లేమో ఇలా బిహేవ్ చేస్తుంటారు.' అంటూ బాధను వ్యక్తం చేసింది పూజా హెగ్డే.




# తన బ్రేకప్ గురించి తొలిసారి స్పందించిన అషూ రెడ్డి..

## –ఆ కారణం వల్లే విడిపోయాం

జూనియర్ సమంతగా పేరు తెచ్చుకున్న అషూ రెడ్డి ఇప్పుడు తన అందచందాలతో కుర్రకారుని ఎంతగా అట్రాక్ట్ చేస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. యాంకర్, యాక్టర్, టెలివిజన్ ప్రెజెంటర్ ఇలా అన్ని విభాగాలలో సత్తా చాటుతుంది. ఇక బిగ్ బాస్ షోలో కూడా పాల్గొని మంచి పేరు తెచ్చుకుంది. విదేశీ టూర్లు, వెకేషన్ ఫోటోలతో సోషల్ మీడియాలో అల్లాడించేస్తుంటారు. అయితే ఈ అమ్మడు తాజాగా తన ప్రేమ, పెళ్లి,బ్రేకప్‌లకి సంబంధించి పలు విషయాలు మాట్లాడింది. తాను ఒక అబ్బాయితో ప్రేమలో ఉన్నప్పుడు హ్యాపీగానే ఉందట. ఇద్దరికీ ఈగో ఇష్యూస్ వలన మా బంధం బ్రేకప్ అయిందని అంటుంది అషూ రెడ్డి.ఇద్దరం కూడా ఎవరికి వాళ్లం నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్టు ఉండేవాళ్లం. తను జాబ్ చేసి సంపాదిస్తున్నాడు, నేను సంపాదిస్తున్నాను. అయితే నా విషయంలో అతని ప్రమేయం మరింత ఎక్కువైంది. ఒసారి ఫ్రెండ్స్‌తో బయటకి వెళ్లినప్పుడు అతను కూడా వచ్చాడు. అక్కడ ఓ ఇష్యూ జరిగింది. ఆ రోజు వెళ్లకపోయిన బాగుండేది. ఆ తర్వాత బ్రేకప్ అయింది.డిప్రెషన్‌లోకి వెళ్లాను. డిప్రెషన్ నుంచి బయటపడటానికి కొంత మంది ఫ్రెండ్స్ సపోర్ట్ చేశారు అని తెలిపింది అషూ. ఇప్పుడు ఆ అబ్బాయి మళ్లీ వస్తే తాను యాక్సెప్ట్ చేయనని అంటుంది. ఇక సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌తో చాలా సార్లు హ్యాంగ్ ఔట్ అవుతానని అంటుంది అషూ రెడ్డి.ఒకసారి ఇద్దరం దుబాయ్‌లో హ్యాంగవుట్ అయ్యాం. అయితే నేను వేరుగా వెళ్లాను. ఆయన వేరే పని మీద వచ్చారు. సోషల్ మీడియాలో పోస్టు చేసి.. దుబాయ్‌లో ఉన్నావా అని మెసేజ్ చేశాడు. అవును అని చెప్పడంతో సాయంత్రం కలిసాడు. అప్పుడు రాహుల్‌తో నా రిలేషన్ ఏర్పడంది. రాహుల్ కుటుంబం నాకు ఫ్యామిలీ లాంటింది. మా కుటుంబంతో కూడా వారు చాలా బాగా ఉంటారు. మా బంధం విషయంలో రాహుల్ ఫ్యామిలీ త్వరలో ఓ ప్రకటన అధికారికంగా చేస్తారు. దానిని నేను రీ పోస్టు చేస్తాను. అంతకంటే ఇప్పుడు ఎక్కువగా ఏ విషయాలను వెల్లడించలేను అని అషురెడ్డి చెప్పడంతో త్వరలో రాహుల్, అషూ పెళ్లి చేసుకోబోతారేమో అని ముచ్చటించుకుంటున్నారు

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**